


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 252 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 19 జనవరి 2026 | వెల : 4/-


# ఆ పత్రికలో అడ్డగోలు రాతలు

**ఆయన మీద కోపాన్ని నామీద చూపిస్తున్నారు : భట్టి**

**నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం**

**ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి**

**నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతా**

**“తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే నా లక్ష్యం.**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి తాను రాలేదని అన్నారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి, పేదలకు సమానంగా పంచడమే తమ లక్ష్యమని భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి - మిగతా3లో



## 15ఏళ్ల టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను మార్చాలని ప్రజలు అనుకుంటున్నారు

- బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ
- బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని సూచన
- టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు
- బిహార్‌లోని జంగిల్‌రాజ్‌కు ముగింపు పలికినట్లుగా, బంగాల్‌లో వీడ్కోలు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- బంగాలీ భాష, సాహిత్యం చాలా గొప్పది

## తప్పుడు ప్రచారం

# చేయొద్దు

**మా మంత్రులను బద్నాం చేయొద్దు**



- సింగరేణి టెండర్లలో అవినీతి జరిగిందని కథనాలు వస్తున్నాయి
- తమ ప్రభుత్వంలో అవకతవకలకు తావు లేదు
- కోల్ మైనింగ్ టెండర్లు అనుభవరం ఉన్నవారికే ఇస్తాం
- సింగరేణిలో బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నాయి
- తప్పుడు ప్రచారాలతో అపోహలు సృష్టించొద్దు
- మీడియాకు వివరాలు ఇచ్చేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటాను”
- వైఎస్సార్ స్ఫూర్తితో ఈనాడు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చారు

ఖమ్మం

సింగరేణి టెండర్లలో అవినీతి జరిగిందని కథనాలు వస్తున్నాయని.. తమ ప్రభుత్వంలో అవకతవకలకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మద్దులపల్లి సభలో ఆయన మాట్లాడుతూ.. కోల్ మైనింగ్ టెండర్లు అనుభవరం ఉన్నవారికే ఇస్తామన్నారు. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. “మీకు మీకు ఉన్న పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. మా మంత్రులను బద్నాం చేసే ప్రయత్నం చేయొద్దు. ఇలాంటి కథనాల రాసే ముందు మమ్మల్ని వివరణ అడగాలి. మంత్రులపై అవాకులు చవాకులు పేలుతున్నారు. సింగరేణిలో బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నాయి. తప్పుడు ప్రచారాలతో అపోహలు సృష్టించొద్దు. మీడియాకు వివరాలు ఇచ్చేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటాను” అని రేవంత్ చెప్పుకొచ్చారు. “మొట్టమొదటి సారి నా రాజకీయ ప్రయాణం ఖమ్మం నుంచి జరిగింది. 20 సంవత్సరాలలో ఖమ్మం ఎప్పుడు వచ్చినా నన్ను అభిమానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు కోట్ల పదిహేను లక్షల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి రేషన్ కార్డు రాకపోయినా అందరికీ ఇవ్వండి. ఉచిత విద్యుత్ మీద మొట్ట మొదటి సంతకం పెట్టింది నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. ..వైఎస్సార్ స్ఫూర్తితో ఈనాడు 24 గంటలు ఉచిత - మిగతా3లో



## నేటితో శబరిమల ఆలయం మూసివేత

- ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ముగుస్తుంది.
- ఈ ఏడాది శబరిమలకు రికార్డు సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు
- ఇప్పటి వరకు దాదాపు 52 లక్షల మంది అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిసింది.
- 2026లో శబరిమల యాత్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.435 కోట్లు ఆదాయం వచ్చింది
- గతేడాది కంటే ఈ సంవత్సరం ఆలయం ఆదాయం దాదాపు 70-80 కోట్ల వరకు పెరిగినట్టు సమాచారం.



## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై ఆ మెసేజ్!
- బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్
- దిల్లీ నుంచి పశ్చిమ్ బంగాల్‌లోని బాగ్‌డోగ్రాకు వెళుతున్న విమానంలో ఘటన
- విమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి

## బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం

# భాజపాతోనే..

**రైతు కూలీల కోసం చట్టాలను అమలు చేసింది కాంగ్రెస్**

**దేశంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నిటారుగా నిలబడి కొట్లాడుతోంది**




- కామ్రేడ్ సోదరులను నేను మనసారా అభినందిస్తున్నాను
- రాబోయే వందేళ్లు కూడా పేదలు, గిరిజనుల కోసం కొట్లాడుతాం
- అవసరమైతే తుదిశ్వాశ వదులుతామే తప్ప ఎర్రజెండాను మాత్రం వదలం అనడానికి ఖమ్మం శతాబ్ది ఉత్సవాలే నిదర్శనం
- కమ్యూనిస్టులను ఆదర్శంగా తీసుకుని పాశవికంగా ప్రవర్తిస్తున్న కొన్ని ప్రభుత్వాలను పడగొట్టాం
- “కాంగ్రెస్, కమ్యూనిస్టు సోదరులు కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది
- దున్నివాడిదే భూమి అని కమ్యూనిస్టు పార్టీ నినాదం ఇస్తే.. దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ సర్కారు

ఖమ్మం

రైతు కూలీల కోసం చట్టాలను అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఖమ్మంలో జరిగిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో సీఎం పాల్గొన్నారు. ఆయనతో పాటు పార్టీ జాతీయ కార్యదర్శి డి.రాజా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సభలో సీఎం ప్రసంగిస్తూ.. ' దేశంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నిటారుగా నిలబడి కొట్లాడుతోంది. కామ్రేడ్ సోదరులను నేను మనసారా అభినందిస్తున్నాను. 1925 డిసెంబర్ యూపీలోని కాన్పూర్‌లో ప్రారంభించిన కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంది. రాబోయే వందేళ్లు కూడా పేదలు, గిరిజనుల కోసం కొట్లాడుతాం. అవసరమైతే తుదిశ్వాశ - మిగతా3లో



## ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి

# డీఎన్ఏలోనే ఉంది

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు
- ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర..
- అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు..
- రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట
- సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర.. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉందన్నారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు - మిగతా3లో



## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్‌ని చేశాడు

- ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం
- ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు
- దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు
- ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు
- ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం
- తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు
- ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు

# నేటితో శబరిమల ఆలయం మూసివేత



**తిరువనంతపురం:** కేరళలోని శబరిమలలో సోమవారంతో ఆలయంలోకి దర్శనాలు ముగుస్తున్నాయి. మకరవిళక్కు ఉత్సవం ముగింపు దశకు చేరడంతో రేపు రాత్రి 10 గంటల తర్వాత భక్తులను ఆలయంలోకి అనుమతించరు. రాత్రి సారం కుతికి ఊరేగింపు ఉంటుంది. ఈ సంవత్సరం మకరవిళక్కు యాత్ర సాయంత్రం పూజ తర్వాత గురుతితో ముగుస్తుంది. శబరిమల శ్రీ ధర్మశాస్తా సన్నిధానం సోమవారం వరకు భక్తుల దర్శనం కోసం తెరిచి ఉంటుంది. రాత్రి 10 గంటలకు జరగనున్న అథాళ పూజ వరకు యాత్రికులకు ప్రార్థనలు చేయడానికి అనుమతి ఉంటుంది. సాయంత్రం 6 గంటలలోపు పంబ చేరుకున్న యాత్రికులను దర్శనం కోసం సన్నిధానం వద్దకు వెళ్లడానికి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. ఆలయాన్ని పవిత్ర ఆభరణాలతో (తిరువాభరణం) అలంకరించిన తర్వాత ప్రత్యేక దర్శనం నిన్న పూర్తయింది. పందలం కుటుంబ ప్రతినిధి పునర్థం నల్ నారాయణన్ వర్మ హాజరైన ఉచ్చ పూజ సందర్భంగా తిరువాభరణాన్ని అలంక రించారు. సాయంత్రం దీపారాధన కూడా తిరువాభరణంతో జరిగింది. ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ఈరోజుతో ముగుస్తుంది. నెయ్యభిషేకం ఉదయం 10 గంటల వరకు మాత్రమే జరుగుతుంది. ఆ తర్వాత, పందళం కుటుంబ ప్రతినిధి సమక్షంలో జరిగే కలభాభిషేకానికి సన్నాహకంగా గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని కడిగి శుభ్రం చేస్తారు. తంత్రి కందరారు మహేష్ మోహనరు నేతృత్వంలో కలభ పూజ, తరువాత కలభాభిషేకం జరుగుతుంది. నిన్న సాయంత్రం దీపారాధన తర్వాత , పవిత్ర పడి పూజ జరిగింది. పర్వతారోహణ పూర్తి చేసిన యాత్రికులు సాయంత్రం 5 గంటల నుండి దిగువ ఆలయ ప్రాంగణంలో ఈ ఆచారాన్ని చూడటానికి వేచి ఉన్నారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రాంగణం పూర్తిగా రద్దీగా మారింది. పడి పూజ తర్వాత పవిత్ర పద్దెనిమిది మెట్లను ఎక్కడానికి భారీ రద్దీ ఏర్పడింది. వర్చువల్ క్యూ సిస్టమ్ ద్వారా 30,000 మంది యాత్రికులకు మరియు స్పాట్ బుకింగ్ ద్వారా 5,000 మంది యాత్రికులకు దర్శన అనుమతి మంజూరు చేయబడింది. అయితే , దర్శనం కోసం ఆలయానికి భక్తులు గణనీయంగా పెద్ద సంఖ్యలో రావడంతో రద్దీ పెరిగింది.

రికార్డు ఆదాయం..

ఇక, ఈ ఏడాది శబరిమలకు రికార్డు సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఇప్పటి వరకు దాదాపు 52 లక్షల మంది అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిసింది. అలాగే, 2026లో శబరిమల యాత్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.435 కోట్లు ఆదాయం వచ్చింది. గతేడాది కంటే ఈ సంవత్సరం ఆలయం ఆదాయం దాదాపు 70-80 కోట్ల వరకు పెరిగినట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలి వచ్చిన విషయం తెలిసిందే. జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన స్వామి అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతకుముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి నిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది.

# 15ఏళ్ల టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను మార్చాలని ప్రజలు అనుకుంటున్నారు



బంగాల్‌లోని 15ఏళ్ల మహా జంగిల్‌రాజ్ పాలనకు ముగింపు పలకాలని రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు అనుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, అధికార టీఎంసీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. "బంగాల్‌లోని ప్రతీ ఒక్కరూ 15 ఏళ్ల టీఎంసీ మహాజంగిల్ రాజ్ పాలనకు చెరమగీతం పాడాలని అనుకుంటున్నారు. టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు. బిహార్‌లోని జంగిల్‌రాజ్‌కు ముగింపు పలికినట్లుగా, బంగాల్‌లో వీడ్కోలు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. బంగాలీ భాష, సాహిత్యం చాలా గొప్పది. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక బంగాలీకి శాస్త్రీయ భాష హోదా దక్కింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రయత్నాలతోనే దుర్గా పూజకు యూనెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో స్థానం దక్కింది. దిల్లీలోని సోనియాగాంధీ ప్రభుత్వంలో ఉన్న ఇక్కడ టీఎంసీ నేతలు అప్పుడు ఎందుకు ఇవన్నీ చేయలేదు?" వికసిత భారత్ లక్ష్య సాధనకు వికసిత ఈశాన్య భారతం కూడా ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణం కోసం అభివృద్ధి చెందిన ఈశాన్య భారతం అనే లక్ష్యాన్ని అందుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే బంగాల్ అంతటా వందల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు పునాది వేసే అవకాశం నాకు లభించింది. శనివారం దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును బంగాల్ నుంచి ప్రారంభించాం. బంగాల్‌కు దాదాపు అర డజను కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా లభించాయి. ఆదివారం మరో మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించాం. ఈ రైళ్లలో ఒకటి నా పార్లమెంటరీ నియోజకవర్గమైన కాశీ, బంగాల్ మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

"టీఎంసీ ప్రభుత్వం బంగాల్‌తో పాటు దేశ భద్రతతో చెలగాటం ఆడుతోంది. కాబట్టి ముఖ్యంగా ఇక్కడి యువత చాలా అప్రమత్తంగా ఉండాలి. టీఎంసీ ఇక్కడ చొరబాటుదారులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోంది. చొరబాటుదారులను రక్షించడానికి అది నిరసనలు చేపడుతోంది. గత 11 సంవత్సరాలుగా బంగాల్ సరిహద్దులో కంచె వేయాలని కేంద్రం కోరుతోంది. అందుకు భూమి అవసరమని టీఎంసీ ప్రభుత్వానికి కేంద్రం పదే పదే లేఖలు రాస్తోంది. కానీ టీఎంసీ పట్టించుకోవడం లేదు. బంగాల్ ప్రజలకు సేవ చేయాలని నేను అనుకుంటున్నాను. కానీ కేంద్ర పథకాలను ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డు కుంటుంది. బంగాల్ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న టీఎంసీ ప్రభుత్వాన్ని శిక్షించకూడదా? వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బంగాల్ ప్రజలు కిరాతక టీఎంసీని తప్పకుండా శిక్షిస్తారు. బంగాల్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వ అవసరం. జాతీయ భద్రతతో టీఎంసీ ఆటలు ఆడుతోంది. వారి ఓట్ బ్యాంక్ అయిన అక్రమ చొరబాటుదారులను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. నకిలీ పత్రాలతో బంగాల్‌లో నివసిస్తున్న అక్రమదారులను గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపాలి."

అసోం తర్వాత బంగాల్‌లోని హూగ్లీలో ప్రధాని పర్యటించారు. బాలాగఢ్ వద్ద ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్, రోడ్ ఓవర్ బ్రిడ్జి, ఎక్స్‌టెండెడ్ పోర్ట్ గేట్ సిస్టమ్ వంటి 830 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కింద బాలాగఢ్‌ను ఏడాదికి 2.7 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు. రద్దీగా ఉండే పట్టణ కారిడార్ల నుంచి నౌకలను మళ్లించడం ద్వారా కార్గో తరలింపు సామర్థ్యాన్ని భారీగా పెంచనున్నారు. వీటితో పాటు కోల్‌కతాను దిల్లీ, వారణాసి, చెన్నైలకు అనుసంధానించే మూడు అమృత్ భారత్ రైళ్లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. జయరాంబటి-బరోగోపీనాత్‌పూర్-మయ్నాపూర్ రైలు లైనుతో పాటు ఆ మార్గంలో ఓ రైలును ప్రారంభించారు.

# ట్రంప్ మమ్మల్ని ఫూల్స్‌ని చేశాడు



ఇరాన్‌లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను నమ్మించి మోసం చేశాడని, ద్రోహానికి పాల్పడ్డాడని అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన హామీలను నమ్మి తాము రోడ్లపైకి వస్తే, ఆయన తమను ఫూల్స్ ని చేశాడని, మాట మార్చి తమను నట్టేట ముంచాడని ఆవేదన చెందుతున్నారు. ఇరాన్‌లో ఆర్థిక సమస్యలపై మొదలైన ఆందోళనలు ప్రభుత్వ మార్పు డిమాండ్‌తో ఉద్ధృతంగా మారినప్పుడు, ట్రంప్ సోషల్ మీడియా వేదికగా నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. "త్వరలోనే సహాయం అందుతుంది" అని, శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీంతో అమెరికా సైనిక చర్య తీసుకుంటుందనే ఆశతో చాలామంది నిరసనల్లో పాల్గొన్నారు. అయితే, ఇరాన్ ప్రభుత్వం ఈ నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసింది. స్నైపర్ ఫైరింగ్, మెషీన్ గన్లతో జరిపిన దాడుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని (దాదాపు 15,000 మంది మరణించారని అంచనా) నివేదికలు వచ్చాయి. అయితే, ట్రంప్ తన వైఖరిని మార్చుకుని, ఇరాన్ ప్రభుత్వం హత్యలు ఆపేస్తామని హామీ ఇచ్చిందని, సైనిక చర్య ఉండదని ప్రకటించారు. ఈ పరిణామంతో నిరసనకారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ట్రంప్ చర్యలపై ౧×వీజు పత్రికతో పలువురు ఇరానియన్లు తమ ఆవేదనను పంచుకున్నారు. "ఈ 15,000 మరణాలకు ట్రంపే బాధ్యుడు. ఆయన పోస్టులు చూసే చాలామంది రోడ్లపైకి వచ్చారు" అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అన్నారు. "ట్రంప్ మమ్మల్ని యుద్ధంలో బలిపశువులుగా వాడుకున్నారు. మా కాళ్ల కింద నుంచి నేల లాగేశారు" అని మరికొందరు ఆరోపించారు. వాస్తవానికి, దేశంలో కరెన్సీ విలువ పడిపోవడం, ధరల పెరుగుదల వంటి ఆర్థిక సమస్యలతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అయితే, ఇవి క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా మారాయి. ఇరాన్ అధికారులు మాత్రం ఈ నిరసనలను అమెరికా కుట్రగా అభివర్ణిస్తున్నారు. ట్రంప్ తీరుతో ఇరాన్ ప్రజల్లో ఆయనపై తీవ్ర అపనమ్మకం నెలకొంది.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు



టాయిలెట్‌లో దొరికిన ఒక చిన్న టిష్యూ పేపర్ ముక్క కలకలం సృష్టించింది. ఆకాశ మార్గంలో ఉన్న విమానాన్ని అర్ధాంతరంగా కిందకు దించేలా చేసింది. ఆదివారం ఉదయం దిల్లీ నుంచి బాగ్‌డోగ్రాకు వెళ్తున్న ఇండిగో విమానంలో ఈ హైడ్రామా జరిగింది. విమానం గాల్లో ఉండగా, వాష్‌రూమ్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై 'విమానంలో బాంబు ఉంది' అని రాసి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలెట్లు, సిబ్బంది క్షణం కూడా ఆలస్యం చేయకుండా పైలట్లు విమానాన్ని ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూకు మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానం గాల్లో ఉండగా సిబ్బందిలో ఒకరు టాయిలెట్‌కు వెళ్లారు. అక్కడ ఒక టిష్యూ పేపర్‌పై పెన్నుతో రాసిన రాతలు కనిపించాయి. 'విమానంలో బాంబు ఉంది' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. అది చూడగానే సిబ్బంది గుండెలు అదిరిపోయాయి. వెంటనే ఈ విషయాన్ని పైలట్ల దృష్టికి తీసుకెళ్లారు. విమానంలో మొత్తం 237 మంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని భావించి 'ఎమర్జెన్సీ ప్రోటోకాల్'ను అమలు చేశారు.

**లఖ్‌నవూలో హైటెన్షన్**

ఉదయం 8:46 గంటలకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ)కు ఇండిగో పైలట్ల నుంచి అత్యవసర సందేశం వెళ్లింది. విమానంలో బాంబు ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దగ్గర్లోని లఖ్‌నవూ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. అధికారులు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉదయం 9:17 గంటలకు లఖ్‌నవూలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం (6జు 6650) సురక్షితంగా దిగింది. ల్యాండ్ అవ్వగానే విమానాన్ని ప్రధాన రన్-వే నుంచి దూరంగా ఉన్న 'ఐసోలేషన్ బే'కి తరలించారు.

**చుట్టుముట్టిన బలగాలు**

విమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి. సీఐఎస్ఎఫ్ బలగాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగాయి. అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించారు. వారి లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానంలోని ప్రతి మూలను బాంబ్ స్క్వాడ్ జల్లెడ పట్టింది. విమానంలో ప్రయాణిస్తున్న వారి వివరాలను అధికారులు వెల్లడించారు. మొత్తం 237 మంది విమానంలో ఉన్నారు. ఇందులో 222 మంది పెద్దవారు ఉన్నారు. 8 మంది చిన్నారులు ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు పైలట్లు, ఐదుగురు క్యాబిన్ సిబ్బంది ఉన్నారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**పోలీసులు ఏమన్నారంటే?**

ఈ ఘటనపై కృష్ణానగర్ ఏసీపీ రజనీశ్ వర్మ వివరాలు వెల్లడించారు. "బాంబు బెదిరింపు సమాచారం కేవలం ఒక టిష్యూ పేపర్ ద్వారా వచ్చింది. చేతి రాతతో రాసిన ఆ నోట్ టాయిలెట్‌లో దొరికింది. వెంటనే పైలట్ డీజీసీఏను, ఏటీసీని సంప్రదించారు. ప్రస్తుతం విమానంలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదు. ఎవరో కావాలనే ఇలా రాసి ఉంటారని అనుమానిస్తున్నాం. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.

**ఇండిగో ప్రకటన**

ఈ ఘటనపై ఇండిగో సంస్థ కూడా అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ప్రయాణికుల భద్రతే మాకు ముఖ్యం. భద్రతా ముప్పు ఉందని తెలియగానే నిబంధనల ప్రకారం విమానాన్ని లఖ్‌నవూకు మళ్లించాం. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా రిఫ్రెష్‌మెంట్స్ (అల్పాహారం) అందిస్తున్నాం. వారికి వేరే ఏర్పాట్లు చేస్తున్నాం. దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నాం" అని ఇండిగో పేర్కొంది.

## ముంబై పోలీసుల కోసం 45 వేల ఇండ్ల నిర్మాణం.. మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం



మహారాష్ట్ర ప్రభుత్వం ముంబై పోలీసుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబై పోలీసుల కోసం ఇండ్లను భారీ స్థాయిలో నిర్మాణం, అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఏకంగా ముంబై పోలీసుల కోసం 45,000 ఇండ్ల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం రూ.20,000 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. దీనిలో భాగంగా ఇప్పటికే ఉన్న పోలీసు కాలనీల అభివృద్ధితోపాటు, కొత్త ఇండ్ల నిర్మాణాన్ని భారీగా చేపడతారు. మొత్తం 45 వేల ప్రభుత్వ క్వార్టర్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదం లభించింది. ఇందుకోసం ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయిస్తుంది. మిగతా 70 శాతం వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంటారు. దీనికి ప్రభుత్వం ష్యూరిటీ ఇస్తుంది. మహారాష్ట్ర స్టేట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఐడీసీ) ఈ ప్రాజెక్టు చేపడుతుంది. ఈ ప్రాజెక్టు సాంకేతికతను పరిశీలించడానికి రూ.100 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముంబైలో పెరుగుతున్న జనాభా, ఇతర అవసరాల నేపథ్యంలో కొత్త తరహా, ఆధునిక ఇండ్ల నిర్మాణం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా పోలీసులకు క్వార్టర్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తం ఐదు కోట్ల చదరపు అడుగుల స్థలంలో ఈ ప్రాజెక్టును చేపడతారు. ముంబైలో 51,308 మంది పోలీసులున్నారు. అయితే, వీరిలో 22,904 సర్వీస్ హౌజులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో 3,777 క్వార్టర్లు నివాసానికి పనికిరావని తేల్చారు.

## 150 మందికి పైగా పిల్లలను రక్షించిన మహిళా పోలీస్ అధికారిణి.. రైల్వే అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ: రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)కు చెందిన అధికారిణి 150 మందికిపైగా పిల్లలను రక్షించారు. ఈ నేపథ్యంలో ఆమె సేవలను రైల్వే మంత్రిత్వ శాఖ గుర్తించింది. రైల్వే అత్యున్నత పురస్కారంతో సత్కరించింది. (ఔశీఝఱఅ జశీజూ ఎశీఅశీబతీవం) ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చందనా సిన్హాకు భారత రైల్వే అత్యున్నత సేవా గౌరవమైన అతి విశిష్ట రైల్ సేవా పురస్కారాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అందజేశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన చందనా సిన్హా దూరదర్శన్‌లో ప్రసారమైన 'ఉడాన్' సీరియల్ ద్వారా స్ఫూర్తి పొందారు. 2010లో ఆర్పీఎఫ్‌లో చేరారు. 2024 నుంచి భారత రైల్వే ఆపరేషన్ 'నాన్హే ఫరిష్తే' (ఆపరేషన్ లిటిల్ ఏంజిల్స్)లో ఆమె భాగమయ్యారు. రైళ్లు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో తప్పిపోయిన, మానవ అక్రమ రవాణాకు సంబంధించిన 152 మంది పిల్లలను ఆమె రక్షించారు. మరోవైపు బచ్‌పన్ బచావో సమితితో కలిసి మరో 41 మంది పిల్లలను బాల కార్మికుల నుంచి చందనా సిన్హా విముక్తి కల్పించారు. అక్రమ రవాణా పిల్లలను పునరావాసం కోసం బాలల సంక్షేమ కమిటీకి అప్పగించారు. చందనా సిన్హా ధైర్యం, 'నాన్హే ఫరిష్తే'పై అంకితభావం, పిల్లల భద్రత పట్ల నిరంతర నిబద్ధతను రైల్వే గుర్తించింది. రైల్వేల అత్యున్నత సేవా పురస్కారంతో ఆమెను సత్కరించింది.

# బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..

-మొదటిపేజీ తరువాయి

వదులుతామే తప్ప ఎర్రజెండాను మాత్రం వదలం అనడానికి ఖమ్మం శతాబ్ది ఉత్సవాలే నిదర్శనం. కమ్యూనిస్టులను ఆదర్శంగా తీసుకుని పాశవికంగా ప్రవర్తిస్తున్న కొన్ని ప్రభుత్వాలను పడగొట్టాం' అని సీఎం రేవంత్ అన్నారు. 'కమ్యూనిస్టులు పేదల కోసం ప్రభుత్వాలపైనే యుద్ధాలు చేశారు. దున్నేవానిదే భూమి అనే నినాదంతో భూస్వాముల నుంచి భూములను పేదలకు పంచడం జరిగింది. దొరల గడీల దగ్గర బానిసలుగా బతుకుతున్న కూలీల కోసం పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ. అలానే రైతు కూలీల కోసం చట్టాలను అమలుచేసి, వారు ఉద్యమాలు చేస్తే వారికి కావాల్సిన చట్టాలను చేసింది కూడా కాంగ్రెస్ పార్టీయే. నాలుగు వేల మంది నేలకొరిగితేనే ఆ విముక్తి రైతాంగ చట్టాలకు కళ్లు తెరిపించింది. రజాకార్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించింది కమ్యూనిస్టు పార్టీనే' అని సీఎం తెలిపారు. 'ఆనాడు బ్రిటిష్ వాళ్లతో ఎంత ప్రమాదమో.. ఇప్పుడు బీజేపీతోనూ అంతే ప్రమాదముంది. నాడు జాతీయ ఉపాధి హామీ చట్టానికి కాంగ్రెస్ తీసుకొస్తే ఇప్పుడు ఆ పథకాన్ని రద్దుచేసి గ్రామాల్లో వలసలకు బీజేపీ కారణమైంది. బీజేపీ అంటే బ్రిటిష్ పాలనా పార్టీ. అది విభజించి పాలిస్తుంది. పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ పథకానికి మోదీ ప్రభుత్వం తూట్లు పొడిచి నిర్వీర్యం చేయాలని చూస్తోంది. అదానీ, అంబానీలకు కూలీలు దొరకటం లేదు. గత ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు అడిగింది. రాజ్యాంగాన్ని మారుస్తారని రాహుల్ గాంధీ ప్రచారం




చేయడంతో 290 సీట్లకు పరిమితమైంది' అని గుర్తు చేశారు ముఖ్యమంత్రి. 'నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్రా రాజేశ్వరరావు, నల్లమల్ల గిరిప్రసాద్ పోరాటం చేశారు. పేదల వ్యతిరేక పార్టీ బీజేపీ. ఓటు తొలగిస్తే సంక్షేమ పథకాలు పోతాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్, కమ్యూనిస్టు ఏకమవ్వాలి. ఎర్రజెండా సోదరులు పిలవగానే వచ్చాను. మీరు పోరాడే వాటికి చట్టం చేస్తాం. ఇక్కడ నరేంద్ర మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసివచ్చిన రెండు సర్పంచ్ స్థానాలను గెలిపించలేరు.' అంటూ సీఎం ఫైర్ అయ్యారు.

# తొందరలోనే రేవంత్ అధికార కోట కూలుతుంది

**హైదరాబాద్:** తెలంగాణలో చంద్రబాబుకు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై డీజీపీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్మొంటే బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొట్టండి. మేమేంటో చూపిస్తామంటూ జగదీష్‌రెడ్డి సవాల్ విసిరారు. రోత రాతల పత్రికపై చర్యలు తీసుకోవాలని ఐఏఎస్‌ల సంఘం కోరాలి. త్వరలోనే పోలీసుల కూడా ప్రభుత్వంపై తిరగబడే రోజు వస్తుందంటూ జగదీష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. "తొందరలోనే రేవంత్ అధికార కోట కూలుతుంది. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కావడం లేదు. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు, పంచుకునేందుకు ఒకరికొకరు సహకరించుకుంటున్నారు. నేడు ఖమ్మం సభలో తెలుగుదేశం జెండాలు కనిపించినప్పుడే అర్థమైంది. ఆనాడు చంద్రబాబు కూడా ఇలానే మాట్లాడిండు. అలా మాట్లాడిన బాబును పాతాళలోకానికి ప్రజలు పాతరేశారు." అని జగదీష్‌రెడ్డి గుర్తు చేశారు. "చంద్రబాబు వైఖరినీ రాజకీయంగా కేసీఆర్ ఎదుర్కొన్నారు. తప్పా వ్యక్తిగత ఆరోపణలు చేయలేదు. కేసీఆర్ కాలి గోటికి రేవంత్ రెడ్డి సరిపోడు. కేసీఆర్ స్థాయికి.. రేవంత్ రెడ్డి గడ్డి పోసతో సమానం. కేటీఆర్‌పై సోషల్ మీడియాలో పోస్టులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేస్తే ఇంత వరకు చర్యలు లేవు" అని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు.



# రంగారెడ్డిని ఎంఐఎంకు ఇచ్చేస్తారా?

**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పాలనే ప్రయత్నం జరుగుతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై చేవెళ్ల బీజేపీ ఎంపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేసి.. ఆగం చేయకండి. ప్రజాభిప్రాయం లేకుండా మున్సిపల్ విభజన జరుగుతుంది అంటూ వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను చార్మినార్‌లో కలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పుతున్నారా?. పాతబస్తీలో నీళ్ల బిల్లులు, కరెంట్ బిల్లులు కడతారా?. కట్టని వారితో మా జిల్లా ప్రజలను ఎందుకు కలుపుతున్నారు?. మెజారిటీగా హిందూ ప్రజలున్న గ్రామాలను చార్మినార్‌లో కలపడం సరైంది కాదు. పాతబస్తీలో బిల్లుల ఎగవేత వల్ల వాటర్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లు నష్టాల పాలవుతున్నాయి. రంగారెడ్డి జిల్లాల గ్రామాలను చార్మినార్‌లో కలపడం వల్ల, ఆ జిల్లా ప్రజల బ్రతుకులు ఆగం అవుతాయి. మాకు గులాంలు కొట్టడం తెలీదు. గులాంలు కొట్టే బ్రతుకులు మావి కాదు. హైదరాబాద్‌కు ఆర్థిక వనరు రంగారెడ్డి. జిల్లా ఖజానా అంతా నాడు కేసీఆర్ ఫామ్ హౌస్‌కు తరలిపోయింది. నేడు ఎంఐఎం ఇలాకాలోకి పంపేందుకు ప్రయత్నం జరుగుతుంది. పన్నులు కట్టేవారిని, పన్నులు కట్టనివారితో కలపకండి. రంగారెడ్డి జిల్లాపై అనేక అపోహలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేయకండి. ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. ప్రజాభిప్రాయం తర్వాత నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అంటూ వ్యాఖ్యలు చేశారు.



# దానం.. 'ఢిల్లీ' వ్యూహం!

## యూరప్ పర్యటనలోనూ వీడని సస్పెన్స్

## ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పును అనుసరించి

## ప్లాన్ 'బి' అమలుకు సిద్ధం

**హైదరాబాద్:** నగరంలోని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విదేశీ పర్యటన రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వ్యక్తిగత పర్యటన నిమిత్తం శనివారం యూరప్ బయలుదేరిన ఆయన, మార్గంమధ్యలో దేశ రాజధాని ఢిల్లీలో ఆగడం చర్చనీయాంశమైంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రతిపక్షాలు ఒత్తిడి తెస్తున్న తరుణంలో ఢిల్లీ పర్యటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఆయన అక్కడ కాంగ్రెస్ అధిష్టానంలోని కొందరు కీలక నేతలను కలిసినట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన దానం, అనంతర పరిణామాలతో కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. ఇటీవల స్పీకర్ కార్యాలయం నుంచి ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు రావడం, దానికి ప్రతిగా తాను 'కాంగ్రెస్ ఎమ్మెల్యేనే' అని ఆయన బహిరంగంగా ప్రకటించిన నేపథ్యంలో.. తదుపరి చట్టపరమైన, రాజకీయ పరిణామాలపై చర్చించడానికే ఢిల్లీ మజిలీ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**కోర్టు డెడ్‌లైన్.. దానం 'ప్లాన్ బి'**

ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై కోర్టు ఇచ్చిన గడువు ముగుస్తుండటంతో, ఒకవేళ అనర్హత వేటు పడితే అనుసరించాల్సిన 'ప్లాన్ బి'పై దానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**'ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక వస్తే కాంగ్రెస్**



జెండా ఎగురవేసాం' అని ఆయన గతంలోనే ధీమా వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టికెట్ భరోసా, పార్టీ అండదండల కోసం ఆయన ఢిల్లీని వేదికగా చేసుకున్నట్లు సమాచారం. అయితే.. ఢిల్లీలో తన పని ముగించుకుని ఆయన యూరప్ పర్యటనకు బయలుదేరారు.

**పర్యటన అనంతరం కార్యాచరణ..**

యూరప్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే దానం నాగేందర్ ఖైరతాబాద్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ లేదా పాదయాత్ర చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. తద్వారా తన బలాన్ని నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారు. మొత్తానికి, దానం నాగేందర్ ఢిల్లీ మజిలీ.. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఫిరాయింపుల వ్యవహారంలో ఎటువంటి మలుపులకు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.

## తప్పుడు ప్రచారం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్ ఇస్తున్నాం. 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు ఇచ్చాము. సన్నబియ్యం పథకం, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం ఖమ్మంలోనే జరిగింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 20 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయి. కేసీఆర్ పేదలను దగా చేసిండు తప్ప ఇళ్ళు ఇవ్వలేదు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ..ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రయత్నం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని దోచుకునే వాళ్ల గురువు ఫామ్ హౌస్‌లో ఉన్నాడు.. ఫామ్ హౌస్‌లో ఉండి పేదల ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తున్నాడు. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ..మా ప్రభుత్వంలో అవకతవకలకు తావులేదు. 100 రోజుల్లో సమ్మక్క,సారక్క పనులు పూర్తి చేశాం. గత ముఖ్యమంత్రి ఏకపాత్రాభినయం చేశాడు. మేమందరం సమన్వయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. కోల్ మైనింగ్ టెండర్‌లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఖమ్మం జిల్లాలో 1130 గ్రామపంచాయతీలు ఉంటే 790 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి. అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి అందరూ కలిసి పనిచేయాలి" అని రేవంత్ పిలుపునిచ్చారు.

## ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్‌ఏలోనే ఉంది

-మొదటిపేజీ తరువాయి

నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ, ప్రజాస్వామ్య ద్రోహి రేవంత్ అని హరీష్ రావు అన్నారు. ఎన్టీఆర్ జన్మపర్యంతం ద్వేషించిన కాంగ్రెస్ లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్ కాంగ్రెస్ ద్రోహి రేవంత్. కంచె చేను మేసినట్టు తానే ముఖ్యమంత్రి అయి వుండీ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ద్రోహి రేవంత్. అవినీతి దాహం, ప్రజా ద్రోహం వెరసి రేవంత్ రెడ్డి అన్నారు.

**బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి..**

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ సర్కార్‌ను వ్యతిరేకిస్తూ ఉంటే.. రేవంత్ మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నటీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపించడం వెనుక మతలబు ఏంటి..? కాంగ్రెస్ శత్రువులైన బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. పగలు రాహుల్ గాంధీ జపం.. రాత్రి బీజేపీ, టీడీపీ దోస్తీ.. రేవంత్ రాజకీయ యాత్ర మొత్తం గురువు చంద్రబాబు కనుసన్నలలోనే సాగుతున్నది. సోనియా గాంధీ ఇచ్చిన సీఎం పదవిని అనుభవిస్తూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమలం చెంతన, కమలానికి కాపు కాస్తున్నబాబు చెంతన చేరడం రేవంత్ ద్రోహబుద్ధికి పరాకాష్ట అని హరీష్ రావు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. ఇది నేరాన్ని ప్రోత్సహించడం కాదా..? శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది? సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు? చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా..? అని హరీష్ రావు అడిగారు. రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు హరీష్ రావు. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్ దిమ్మతిరిగేలా బదులిస్తాం, ప్రజాక్షేత్రంలో ప్రజల చేతనే గుణపాఠం నేర్పుతామన్నారు. తెలంగాణ డీజీపీ ఈ హింసను ప్రేరేపించే సీఎం వ్యాఖ్యలపై మీరు తీసుకునే చర్యలేమిటి..? రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా..? లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

## ఆ పత్రికలో అడ్డగోలు రాతలు

-మొదటిపేజీ తరువాయి

సంస్థ, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లను పిలిచిందని అన్నారు. దీనిపై కట్టు కథ, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించామని, తాను వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిని కావడంతో ఆయనపై ఉన్న కోపం తన మీద చూపిస్తున్నారని అన్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతానని ప్రకటించారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా : ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదని, నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టు కథలు రాశారని డిప్యూటీ సీఎం దుయ్యబట్టారు. దీనికి భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదని, సింగరేణి ప్రజల ఆస్తి అని, బొగ్గు గనులు ప్రజల ఆత్మ గౌరవమని, పదవుల కోసం కాదని, ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థేనని, మంత్రి కాదని గుర్తు చేశారు. క్లిష్ట ప్రాంతాల్లో గనులున్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి అని, ఇలాంటి నిబంధనలు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉన్నాయని తెలిపారు. ఓ ఛానల్ కథనంలో తన పేరును అనవసరంగా తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజా ప్రతినిధులను లాగొద్దని, వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లడం తగదని సూచించారు.

"తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే నా లక్ష్యం. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో నేను రాజకీయాల్లోకి రాలేదు. రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి పేదలకు సమానంగా పంచడమే నా లక్ష్యం. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో అడ్డగోలు రాతలు రాశారు. నైనీ బొగ్గు బ్లాక్‌లకు టెండర్లు పిలిచింది సింగరేణి సంస్థ. కట్టుకథ, పిట్టకథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు చెప్పాము. నేను వైఎస్‌కు సన్నిహితుడిని కావడంతో వైఎస్ఆర్ మీద ఉన్న కోపం నా మీద చూపిస్తున్నారు. ఒక పత్రికలో వచ్చిన కథనం వెనక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా."

## విజయవాడ హైవేపై యాక్సిడెంట్.. ఢీకొట్టిన మూడు కార్లు




**నల్గొండ:** హైదరాబాద్ –విజయవాడ నేషనల్ హైవేపై సినిమాస్టంట్‌ను తలపించే యాక్సిడెంట్ జరిగింది. మితిమీరిన వేగంతో వచ్చిన కార్లు ఒకదానికొకటి వరుసగా మూడుకార్లు ఢీకొన్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో మితిమీరిన వేగంతో వెళుతున్న ఓ కారు అక్కడ హైవే నెంబర్ 65 వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో దాని వెనుక వచ్చిన రెండు కార్లు వెనువెంటనే ఢీకొన్నాయి. దీంతో అందులో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. యాక్సిడెంట్‌తో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. మరోవైపు సంక్రాంతి సెలవులు ముగియడంతో పండగకు హైదరాబాద్ నుంచి ఊరెళ్లిన ప్రజలు తిరుగుప్రయాణమయ్యారు. దీంతో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# బంగ్లాదేశ్,రోహింగ్యాల వలసలతో అంతర్గత భద్రతకు ముప్పు







**భాగ్యనగరం హిందు బందువులారా..మేల్కొనండి**
**భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశిధర్**

**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** రాష్ట్రంలో బంగ్లాదేశ్,రోహింగ్యాల అక్రమ చొరబాటు దారుల వలన దేశ అంతర్గత భద్రతకు పెను ప్రమాదంగా మారిందని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశిధర్, ఉపాధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్,కార్యదర్శి బద్ధం మహిపాల్ రెడ్డి,లు అన్నారు.జాగో భాగ్యనగర్..ఛలో బాలాపూర్ పేరుతో ఈ నెల 24న బాలాపూర్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభ పోస్టర్ రిలీజ్ ను ఆదివారం ఉప్పర్ పల్లిలోని బీజేపీ కార్యాలయంలో అవిష్కరించారు.అనంతరం రాజేంద్రనగర్ అసెంబ్లీ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్, కో-కన్వీనర్లు బొక్క బాల్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి,ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...భాగ్యనగరం హింధు బందువులారా. మేల్కొనండి. ముంచుకొస్తున్న ముప్పును గర్తించండి..అని కోరారు.మన భాగ్యనగరం మన పూర్వీకుల త్యాగ ఫలితమని, మన సంస్కృతికి నిలయమన్నారు.ఒక వైపు ఐటీ హబ్ అని,విశ్వనగరం అని మురిసిపోతుంటే మరో వైపు నిశ్శబ్దంగా మన నగరం ఒక అగ్ని పర్వతంపై కూర్చుందన్నారు. మన ఉనికికే ఎసరుపెడుతున్న శక్తులపై గళం ఎత్తాల్సిన సమయం వచ్చిందన్నారు. సంస్రృతి ధర్మంపై దాడి,దేవాలయాల ధ్వంసం చేయడం మన పండుగలపై భౌతిక దాడులకు పాల్పడటం, అక్రమ గోవధ చేయడం లాంటి వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.కులాల పేరుతో విడి పోకుండ హిందువుగా ఒక్కటవ్వాలన్నారు.అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తున్న మతోన్మాత శక్తులను గుర్తించి సామాజికంగా బహిష్కరించాలన్నారు.1980 నాటి సామూహిక గణేశ్ నిమజ్జనోత్సవ స్పూర్తిని మళ్లీ రగిలించి మన పోరాటాన్ని చాటాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ గుప్తా,సంజయ్, ఎన్.మల్లారెడ్డి ఎం.కొమురయ్య, పి.మల్లేశ్ యాదవ్,బైతి శ్రీధర్ చంద్రయ్య,ఎస్. వెంకటేశ్,సూరెడ్డి వినయ్ రెడ్డి మహేశ్ యాదవ్, కాడెం సుదాకర్ విజయ్ రాచూరి రాజశేఖర్ శ్రీకాంత్ రెడ్డి,పవన్,అభినయ్ గౌడ్,తిరుమలేశ్ వంశీ,రాజ మహేశ్ కరుణాకర్ గణేశ్,ప్రవీణ్,వేణుగోపాల్, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ను హైదరాబాద్ లో కలపొద్దని ఆందోళన ఉధృతం







**హైదరాబాద్ వద్దు..సైబరాబాద్ ముద్దు..అంటూ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసిన పి.కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయొద్దని,రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాద్ జోన్ లో కాకుండా సైబరాబాద్ జోన్ లో కలపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాత్రి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి పాత కర్నూల్ రోడ్డు పరిసర బస్తీలలో అవగాహన కల్పించారు.హైదరాబాద్ వద్దు. సైబరాబాద్ ముద్దు అంటు నినాదాలు చేస్తూ బస్తీలలో ప్రజలకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.రాజేంద్రనగర్,మైలర్ దేవ్ పల్లి,అత్తాపూర్ లను హైదరాబాదులో కలపడం ద్వారా ఈ ప్రాంతాల అస్తిత్వం కోల్పోతుందని ప్రజలకు ఆయన వివరించారు.రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం మొదటి నుంచి ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ ఏసీపీ డీసీపీ పరిధిని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో విలీనం చేసిన ప్రభుత్వం భవిష్యతులో ఈ ప్రాంతాన్ని నూతనంగా ఏర్పాటు చేయనున్న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపే ప్రమాదం ఉందన్నారు.అలా కాకుండ సైబరాబాద్ కార్పోరేషన్ పరిధిలోకి తీసుకురావాలని ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా అవగాహన కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్, నోముల రాముయాదవ్,కొంపల్లి జగదీష్ అక్కెం రాఘవేందర్ యాదవ్,ఎడ్లకాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్







**తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక..యుగపురుషునికి ఘన నివాళి**

**ఖమ్మం,జనవరి18(సూర్యరేఖ)** తెలుగు ప్రజల ఆత్మ గౌరవం నిలిపేందుకు సినీనటుడు,మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించారని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ అన్నారు.కల్లూరు మండల తెలుగుదేశ పార్టీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కల్లూరు మెయిన్ సెంటర్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజల అబివృద్ధి, సంక్షేమానికి ఎన్టీఆర్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు.పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్ర ప్రజల ఆదరణతో టీడీపీ పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కేజీ బియ్యం, పక్కా గృహాల నిర్మాణం వ్యవసాయ విద్యుత్ పంపులకు విద్యుత్ రాయితీ,జనతా వస్త్రాలు పంపిణీ పథకాలను ప్రారంభించారన్నారు. పేద ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ స్థిర స్థాయిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కొనియాడారు. ఎన్టీఆర్ సినీ,రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడాక్ నాయకులు జాస్తి శ్రీనివాసరావు, కాకర్ల రంగారావు,కట్టా గోపాలరావు,దూపుకుంట మురళి, జిల్లెల కృష్ణారెడ్డి,బానోతు చిట్టిబాబు, పోట్రూ శ్రీను, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి లింగాల గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని టిడిపి కార్యకర్త బుడే (మూగతనం)తెలుగుదేశ అభిమానికి సైకిల్ లు బహుమతిగా అందజేయడం జరిగింది.

## సంపాదకీయం

# ముందుకు సాగని వాణిజ్య చర్చలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడం వల్లనే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి హ్వావర్డ్ లుట్నిక్ పేర్కొనడం ఆసక్తి కలిగించింది. . రెండు దేశాలు సిద్ధమైన వెంటనే ఒప్పందాన్ని ప్రకటిస్తామని చెప్పారు. చర్చలకు గడువు అనేది చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరు దేశాల చర్చా బృందాలు పెండింగ్‌లో ఉన్న దాదాపు అన్ని అంశాలపై వర్చువల్‌గా చర్చలు కొనసాగిస్తున్నాయని అగర్వాల్ చెప్పారు. ఒప్పందం చాలా దగ్గరలోనే ఉందని, అయితే ఇరు పక్షాలు సిద్ధమైనప్పుడే, సరైన సమయమని భావించినప్పుడే సరైన ప్రకటన వస్తుందని ఆయన మీడియాతో చెప్పారు.గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాల మధ్య పలుమార్లు వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి. కొన్ని విషయాల్లో అంగీకారం కుదరకపోవడంతో ఒప్పందం సాధ్యపడలేదు.చివరిసారిగా డిసెంబర్ 11న భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ చర్చలు తుది దశకు వచ్చాయని, త్వరలోనే ఒప్పందం జరుగుతుందని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ ఆనాడు ప్రకటించారు. అయితే ట్రంప్‌తో మోదీ ఫోన్‌లో మాట్లాడనందునే ట్రేడ్ డీల్ జరగడం లేదని లుట్నిక్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం. ఇదే విషయాన్ని భారత విదేశాంగశాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.గతేడాది నుంచి వివిధ అంశాలకు సంబంధించి మోదీ, ట్రంప్ ఇప్పటివరకు 8 సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్నారు. ట్రంప్ మాట్లాడిన ప్రతీసారి మోదీ తనకు మంచి మిత్రుడనీ, భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నట్లు చెప్పినట్లు తెలిపారు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిన వెంటనే, తదుపరి ఒప్పందం భారత్‌తోనే అని ట్రంప్ స్వయంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.అయితే వాణిజ్యం విషయంలో భారత్‌కు స్పష్టమైన విధానాలు ఉన్నాయని, ఏ దేశంతోనైనా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు తన సర్వాధికారాన్నీ, స్వతంత్రతను కాపాడుకునే విధంగానే సంప్రదింపులు జరుపుతుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇక ప్రతీ ఏడాది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతూనే ఉంటాయి. భారత్?అమెరికా మధ్య చర్చలు ఎప్పుడూ నిలిచిపోలేదని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. ఇరు పక్షాలు నిరంతరం సంప్రదింపుల్లోనే ఉన్నాయని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ చివరి వారంలో వాణిజ్య?పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో ఉప యూఎస్టీఆర్ రిక్ స్విట్జర్ నేతృత్వంలోని బృందం భారత్ పర్యటన తర్వాత ఈ సమావేశం జరిగింది. జనవరి 12న తన బాధ్యతల స్వీకరణ సందర్భంగా భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్, వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరు దేశాలు చురుకుగా పనిచేస్తున్నాయని చెప్పారు.భారత్, అమెరికా మధ్య సంబంధాలు ఉమ్మడి ప్రయోజనాలకే పరిమితం కావని, అత్యున్నత స్థాయిలో బలమైన అనుబంధం ఉందన్నారు.నిజమైన మిత్రులు విభేదించినా, చివరకు పరిష్కారం కనుగొంటారని గోర్ వ్యాఖ్యానించారు.ట్రంప్ ప్రభుత్వం విధించిన 50 శాతం వరకు ఉన్న భారీ సుంకాలు ద్వైపాక్షిక సంబంధాలపై ఒత్తిడి తెచ్చాయని అధికారులు పేర్కొన్నారు. అదనపు దిగుమతి సుంకాల అంశంతో పాటు, గత ఏడాది మేలో భారత్?పాకిస్తాన్ ఘర్షణ ముగిసిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, వాషింగ్టన్ కొత్త వలస విధానం వంటి అంశాలపై కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం సానుకూల వృద్ధి నమోదు చేస్తోందని చెప్పారు.ఈ ఏడాది మాత్రం ఒప్పందంపై సంతకాలు చేసే విషయంలో జాప్యానికి అమెరికా అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణమని చెప్పొచ్చు.ముఖ్యంగా చమురు కొనుగోలు విషయంలో భారత్ మొదటి నుంచి ఒక స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఎన్నో ఏళ్లుగా మనం రష్యా నుంచే చమురు కొనుగోలు చేస్తూ వస్తున్నాం. కానీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దంటూ ట్రంప్ పదేపదే ఆంక్షలతో భారత్‌ను బెదిరింపులకు గురి చేస్తున్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా వారితో వ్యాపారం ఆపకపోతే టారిఫ్‌ను 500 శాతానికి పెంచడానికి సిద్ధమవుతున్నట్లు ప్రత్యక్ష హెచ్చరికలకు దిగడం కూడా భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యానికి కారణంగా నిలిచింది. ఇటీవలే వెనిజులాను తమ కబంధ హస్తాల్లోకి తీసుకున్న అమెరికా.. తమ నుంచి మాత్రమే చమురును కొనాలంటూ భారత్ సహా ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదు.పైగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని రష్యా ఆపాలనే ఉద్దేశంతోనే ఆ దేశం నుంచి చము రు కొనుగోలు చేస్తున్న దేశాలపై భారీ సుంకాలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ట్రంప్ తనను తాను సమర్థించుకున్నారు. అంతేకాదు కేవలం సుంకాల విషయంలోనే వారం వ్యవధిలో తాను సంతోషంగా లేనన్న విషయం మోదీకి తెలుసని ఒకసారి, మోదీ నా పట్ల సంతోషంగా లేరంటూ మరోసారి భారత్ పట్ల మాటలు మార్చడం ట్రంప్‌కే చెల్లింది. ఈ నేపథ్యంలో భారత్‌తో ట్రేడ్ డీల్ జరగకపోవడానికి కారణమేంటనే దానిపై అమెరికా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

# ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు








**బెల్లంపల్లిలో టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి..**

**ఆసుపత్రిలో రోగులకు ఫలహార పంపిణీ**

**బెల్లంపల్లి,జనవరి18(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టీఎన్టీయూసీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్ మాట్లాడుతూ...ఎన్టీఆర్ బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన చారిత్రాత్మక నాయకుడని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానాయకుడని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రెండు రూపాయలకే కిలో బియ్యం జనతా వస్త్రాలు,మహిళా డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.పటేల్‌పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను పునరుద్ధరించడం ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, సింగరేణిలో పరుగు పందెం విధానంలో దాదాపు 40 వేల మందికి ఒక్కనయా పై కూడా తీసుకోకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టారని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్ తెలిపారు. సింగరేణిని బీఫ్‌ఆర్‌లోకి వెళ్లకుండా కాపాడి లాభాల్లో ఉద్యోగులకు10శాతం వాటా కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో అనేక నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడిగా ఎన్టీఆర్ నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అరటి పండ్లు,ఫ్రూట్స్,బన్ రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో .పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ. జీవరత్నం,టీఎన్టీయూసీ అధ్యక్షులు గద్దెల నారాయణ,పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, బెల్లంపల్లి మండల అధ్యక్షులు రామ్ టైంకి హరిబాబు,యువ నాయకులు గోమాస వెంకటేష్, పుల్లూరి పోశం ఉపాధ్యక్షులు గజ్జల దుర్గయ్య రామగొని గంగాధర్ గౌడ్,మాదాసి గోపాల్,ఎండి అన్వర్,బి.సత్యనారాయణ ఏ.శ్రీనివాస్,ఎం.రాజు ఎం.చంద్రమౌళి పాల్గొన్నారు.

## చిలుకానగర్ చౌరస్తాలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు..



**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అనే సిద్దాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టిడిపి పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు డాక్టర్ అంత గళ్ళ అశోక్ కొనియాడారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించి,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా చిలుకానగర్ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వన్నె తగ్గని కీర్తి,జనం మరవని ఖ్యాతి స్వర్గీయ నందమూరి తారకరామారావుది అన్నారు,తెలుగు జాతి ఆత్మగౌరవాని ప్రపంచపునలు దిశలా చాటి చెప్పిన ఘనత.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇమామ్ గోపాలరెడ్డి కాసిం కృష్ణారెడ్డి రాజు యాదగిరి,పి.రాజు,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19వ తేదీన ప్రజావాణి రద్దు..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి18(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికలు-2026 పనులు,పలువురు రాష్ట్ర మంత్రుల పర్యటన దృష్ట్యా ఈ నెల19వ తేదీ సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నల్లపోచమ్మ,తుల్జాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణ





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి18(సూర్యరేఖ)**జియ
ాగూడ డివిజన్ యందలి సంజయ్ నగర్ ప్రాంతంలో గల ప్రసిద్ద నల్లపోచమ్మ,తుల్జాభవాణి ఆలయంలో అమావాస్యను పురష్కరించుకుని ఆలయ నిర్వాహకులు,రావుల కుటుంబ సభ్యులు సుదర్సన్ శ్రీనివాసరావు సత్యం రాజు వంశీ,లు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు పూజారి బాబు చేతులమీదిగా తీర్ధ,ప్రసాదాలు అందజేసి,ప్రతి అమావాస్యను పురష్కరించుకుని నిర్వహించే మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని రావుల కుటుంబ సభ్యులు ప్రారంభించగా సేవకులు భక్తులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.


## శ్రీకాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి18 (సూర్యరేఖ)** మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ భగాయత్ లోని స్వయంభు శ్రీకాల భైరవ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.మౌని అమావాస్య హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన దినంగా భావించబడుతుంది.మౌని అమాస్య రోజు మౌనం పాటించడం,దైవధ్యానం చేయడం వల్ల ఆత్మశుద్ధి కలిగి సకల దోషాలు నివృత్తి అవుతాయని భక్తుల విశ్వాసం,ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,ఆరాధనలు నిర్వహించి ఉప్పల్ నియోజకవర్గం ప్రజల శాంతి సౌభాగ్యం ఆరోగ్యం కోసం పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంక్రాంతి ఉత్సవాలు..





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి18(సూర్యరేఖ)** గోల్కొండ భాగ్,కార్వాన్ నగర్ లోని సబ్జిమండి ప్రాంతంలో గల శ్రీగంగపుత్ర భవనం యందు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ఉత్సవాలు మాననీయ నగర సంఘచాలక్ శ్రీచాట్ల వజ్రలింగం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఏ.గోధ హరికాంత్ యాదవ్.(కెవై & కో.చార్టెడ్ అకౌంటంట్స్),వక్తగా అమరలింగన్నజీ (క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ్),లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవర శ్రీనివాస్,రాధాకృష్ణ యాదవ్,సంగయ్యయాదవ్ శంకర్ ముదిరాజ్ ముకేశ్ సాగర్,తదితర రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కుటుంబసభ్యులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

# కుస్తీ పోటీలకు సిద్ధమౌతున్న యువ మల్లయోదులు

**నేడు సా.4 గం.లకు ప్రారంభం..**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి18(సూర్యరేఖ)**గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో శ్రీభక్త మార్కండేయ జన్మదినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ హిందూ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఉత్తరపల్లి దయానంద్ అడ్వకేట్ ఆధ్వర్యంలో జరుగునున్న 4వ శ్రీశివ మార్కండేయ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2026 కుస్తీ పోటీల నమోదు కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా శ్రీశివ మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు ఆటిపాముల నర్సింగ్ రావు,అతిధిగా కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరాపల్లి కృష్ణ హాజరై ప్రారంభించారు.శ్రీశివ మార్కండేయ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2026 కుస్తీ పోటీల నమోదు కార్యక్రమంలో పోటీలో పాల్గొనే యువత కుస్తీ పోటీల నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా ఉత్తరపల్లి దయానంద్ మాట్లాడుతూ. పోటీలు 19 సాయంకాలం 4 గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు.కుస్తీ పోటీలకు యువతను ప్రోత్సహించేందుకు భావితరాలకు యువ మల్లయోధులను తయ్యారు చేసి సమాజానికి ఉపయోగపడేలా నగర రాష్ట్ర దేశ స్థాయిల్లో వారి ప్రతిభను ప్రపంచానికి చాటాలనే ఉద్దేశ్యంతో కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రెజ్లింగ్ కోచ్ లు విసంబర్, జ్ఞానేశ్వర్, దుర్గేష్,వీరాచారి చందు పోటీలను పర్యవేక్షిస్తారన్నారు.ఈ కార్యక్ర మంలో జూలూరి మోహన్,దోర్నాల ప్రసాద్,తిరందాస్ గోపాల్ తదితర ఆర్గనైజింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# శభాష్ రైతన్న కేజీవీల్‌కు ‘ట్రాక్టర్’తోడు



**నిజాంపేట,జనవరి18(సూర్యరేఖ)** కేజీవీల్ ట్రాక్టర్లతో రోడ్లు దెబ్బతింటే జరిమానా విధిస్తామన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో నిజాంపేటకు చెందిన రైతు గేరిగంటి స్వామి వినూత్నంగా ఆలోచించారు.తన పొలాన్ని దున్నేందుకు కేజీవీల్ అమర్చిన ట్రాక్టర్‌ను రోడ్డుపై నేరుగా నడపకుండా,మరో ట్రాక్టర్ సాయంతో దానిని తరలించారు.హరి తో కలిసి చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.రోడ్డు దెబ్బతినకుండా ట్రాక్టర్ కు మరో ట్రాక్టర్ సాయంతో తీసుకువెళ్లాలన్న ఆలోచన చేసిన రైతుని పలువురు అభినందించారు.

## సమ్మక్క,సారక్క జాతరలో భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలి...

**రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ఆడికె మహేందర్ డిమాండ్**



**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** రాష్ట్రంలో త్వరలో జరగబోయే తెలంగాణ కుంభమేళగా పిలుస్తున్నటువంటి సమ్మక్క సారలమ్మ మహా జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ఆడికె మహేందర్ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలోని నలుమూలల నుండి పేద ప్రజల జాతరగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతరకు అలాగే అక్కడున్న మిగతా దేవస్థాన సందర్శనార్థం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఉచిత ప్రయాణమని చెప్పుకుంటున్న ప్రభుత్వం సమ్మక్క,సారక్క జాతరకు వెళ్లే భక్తులందరికీ ఉచితంగా ప్రయాణం కల్పించాలని అన్నారు.అలాగే ఆర్టీసీ నుండి 4వేల బస్సులోనే నడుపుతున్నామని సంబంధిత అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ అందులో ఉచిత ప్రయాణం చేసే బస్సులు ఎన్ని చెప్పాలన్నారు.వీలైనంత ఎక్కువ బస్సులు వేసి పేద ప్రజల వనదేవతలైన సమ్మక్క,సారలమ్మ దర్శన భాగ్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న







**అమావాస్య అన్నదానం మహాభాగ్యం..అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజ వర్గం రామంతపూర్ లోని శ్రీనల్ల పోచయ్య దేవాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మౌని అమావాస్య అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన మౌని అమావాస్య అన్నదాన కార్యక్రమాని కి ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా,లు ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. అన్నదానం మహాదానం అని పెద్దలు చెప్పారు. ఎందుకంటే అన్నం మనిషిజీవనానికి ఆధారం ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే వారికి జీవశక్తిని ఇచ్చినట్టే అని మన దగ్గర ఉన్నదానిలో కొంత భాగాన్ని ఆకలితో ఉన్నవారికి పంచితే,అదే నిజమైన భగ వంతుని సేవ చేసేవాళ్ళం అవుతామన్నారు. అంద రం కలిసి అన్నదానం వంటి పుణ్యకార్యాల్లో పాల్గొని మంచి సమాజ నిర్మాణానికి తోడుందా మని మరి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 65వ నెల అమావాస్య అన్న దాన కార్యక్రమం నిర్వ హించడం చాలా సంతో షంగా ఉందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మేడ్చల్ జిల్లా సంబు పాండయ్య జివిస్ కొత్తపల్లి రమేష్,ట్రెజరర్ బోనగిరి శ్రవణ్ కుమార్,ఆకారపు అరుణ్ కుమార్,రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,బుల్లెట్ అశోక్,పోలా వెంకటేశ్వర్లు విశ్వనాథ మంజునాథ,పోకల సత్యనారాయణ,దొడ్డి అశోక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోనె శ్రీకాంత్ ముదిరాజ్ (జిఎస్ఎం ఫౌండేషన్) క్యాలెండర్,ను ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్



**ఉప్పల్,జనవరి18 (సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ జిఎస్ఎం పౌండేషన్ నూతన సంవత్సర-2026 క్యాలెండర్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ...గోనె శ్రీకాంత్ చేసే సేవా కార్యక్రమాలను కొనియాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరుడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా గోనె శ్రీకాంత్ ని అభినందించారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా పారిశుధ్య కార్మికులకు గౌరవ సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ కి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోనె అంజయ్య, వెంద్యుల వీరారెడ్డి,మడిపడిగే శ్రీనివాస్ పారుపాటి రాంరెడ్డి రాచకొండ శివకుమార్,పోలోజు శ్రీనివాస్ చారి,గుర్రాల మల్లేష్,సీకూరి కృష్ణ ముదిరాజ్,పుట్ట బాల మహేందర్,కాసుల రామకృష్ణగౌడ్, నక్కబొయిన కేశవులు,శ్రీకాంత్ చారి,సబ్బని సత్యనారాయణ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కు సన్మానం





**సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సభ్యులు..**

**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గత ఐదేళ్ల పదవీ కాలంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ చేసిన అభివృద్ధిని మరువలేనిదని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మెన్ డాక్టర్ రాజు అన్నారు. ఐదేళ్ల పదవీ కాలాన్ని సద్వినియోగించుకొని అభివృద్ధి కోసం ఎనలేని శ్రమ చేశారని వివరించారు. ఈ మేరకు మాజీ కార్పొరేటర్ సేవలు గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ మేరకు అవార్డును అందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మెన్ డాక్టర్ రాజు మాట్లాడుతూ. కార్పోరేషన్ లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆడివిజన్ లో సమస్యలు లేకుండా తీర్చిదిద్దారని కొనియాడారు. అలాంటి కార్పొరేటర్ ప్రాతినిధ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం దక్కుతుందని వెల్లడించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్ మాట్లాడుతూ...కార్పోరేషన్ లో తన వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశామని తెలిపారు. తనపై నమ్మకంతో ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు చొరవ చూపానని వివరించారు. ఈ మేరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అధికారంతో సంబంధం లేకుండా అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తానని వివరించారు. ఈ మేరకు అందరి సహకారం తీసుకుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ దివ్యజ్యోతి వసుంధర రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24వ తేదీన బాలాపూర్ లో నిర్వహించే జాగో భాగ్యనగర్

--చలో బాలాపూర్ ధర్మ రక్షణ సభకు తరలిరండి..



**ఉప్పల్,జనవరి 18 (సూర్యరేఖ)** ఈనెల 24వ తేదీ శనివారం బాలాపూర్ లో నిర్వహించే బాంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లింలు చొరబాటుదారుల వ్యతిరేకంగా,హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడికి నిరసనగా హిందూ బంధువుల ఐక్యతను ప్రదర్శించడానికి ధర్మరక్షణ సభకు తరలిరావాలని చిల్కానగర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సంగి స్వామియాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆల్ పార్టీ నాయకులతో కలిసి ధర్మరక్షణ సభ కరపత్రాన్ని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..హిందూ బంధువుల ఐక్యత చాటే విధంగా మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవసాని బాలచందర్, జల్లి మోహన్,పల్లె నర్సింగ్ రావు,పాల్వంచ విట్టల్,గుడి మధుసూదన్ రెడ్డి,ముక్కాల రామకృష్ణ,షామీర్పేట చంద్రయ్య,డాక్టర్ అశోక్,గోపాల్ రెడ్డి,తిరుపతి సత్యనారాయణ,ఓర్సుశేఖర్,దాసరి యాదగిరి, బాలకిషన్ వాసు,దండు యాదగిరి,మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోగి నరసింహ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)**డ్రైనేజీలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సింగ జోగి నరసింహ కుటుంబానికి ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆర్థిక సహాయం అందజేశారు. సింగ జోగి నరసింహ అకాల మరణం అందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. వారి మరణం ఆకుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. నరసింహ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు బాధ్యతగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి దుర్మరణం పాలు కావడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ శివ శంకర మహామయి దేవాలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజలు..అన్న ప్రసాద వితరణ





**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** ఉప్పల్లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో పుష్యమాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంతచారి,బిక్షపతి రాజగోపాలచారి, పవన్,చోల్లేటి శ్రీనివాస్ శ్రీధరచారి ప్రణవ్, పాలేర్ల గోపి,పాలకూర్స నటరాజ్,దిలీప్,బిజెపి మహిళ మోర్చా అధ్యక్షులు డాక్టర్. శిల్పరెడ్డి,డివిజన్ అధ్యక్షులు పనేంధర్ తీగ విట్టల్ రావు,ప్రభుధాత్, శామీర్ పేట హనుమంత్ రెడ్డి బజార్ జగనాథ్ గౌడ్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి,జగన్,దువ్వల రమేష్ నర్సింహారెడ్డి,అభిరామ్, నవీన్, ముదుగొండ రావి,శ్రీనివాస్ గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి నర్సింహాచారి మమీల బాలరాజ్,రావు నర్సింగ్ రావు తురాయిదాస్ మహేష్ జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్ గోపిచారి పసుపులేటి రమేష్, వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,బందరపు నగేష్ గౌడ్,నవీన్ గౌడ్,రాజు సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్ పవన్ కుమార్,భవాని శంకర్,శ్రవణ్ కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్ యదిగౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చిన దానకర్ణుడు ఎన్టీఆర్

**ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు..**
**పాల్గొని నివాళులర్పించిన టీడీపీ అధికార ప్రతినిధి మేడం రామేశ్వరరావ**





**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు ఆదర్శనీయుడని టీడీపీ అధికార ప్రతినిధి మేడం రామేశ్వరరావు వ్యాఖ్యానించారు.ఆయన నింపిన స్ఫూర్తి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మరువలేనిదని కొనియాడారు.ఆదివారం స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.అందులో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మేడం రామేశ్వర రావు మాట్లాడుతూ. తెలుగువారికి గుర్తింపు ఆత్మగౌరవాన్ని అందించిన మహానీయుడు నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడారు.బడుగు,రూ.2లకే కిలో బియ్యం, పక్కా గృహాలు,జనతా వస్త్రాలు లాంటి పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన దానకర్ణుడు ఎన్టీఆర్ అని తెలిపారు.బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ అమలవుతున్నాయని అన్నారు.బడుగులు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారన్నారు.తెలుగు తేజాన్ని,తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి రాజకీయ చరిత్రలో రికార్డు సృష్టించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంతో మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు అమలుచేసి గ్రామస్థాయిలో పటిష్టమైన నాయకత్వం ఏర్పడటానికి శ్రీకారం చుట్టాలన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైందన్నారు.ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ అమలవుతున్నాయని అన్నారు.ఆయన అడుగుజాడల్లో నేడు నారా చంద్రబాబునాయుడు పార్టీని,కార్యకర్తలను కాపాడుకుంటూ ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమారం రాజ్ కుమార్,బర్ల జంగయ్య,సనివెల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆగిశెట్టి బాల్ రాజ్,నాగులపల్లి వెంకటేష్ ఎండీ అజమ్,జయవంత్ రావు,కే.కాండా రెడ్డి,పి.ప్రవీన్ కుమార్,రావుల బాలప్ప,మురళీధర్ రావు చంద్రశేఖర్ పాండా,(పంతులు),వహీద్ ఖాన్ ఎండీ బారీ,రివాజ్,రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేళ..క్రీడా సంబురం

## గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని చిన్నారులకు క్రీడల పోటీలు..

## చైతన్య విలాస్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నరసింహం





**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్నారులకు వేడుకల ఆవశ్యకతను వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అత్తాపూర్ సర్కిల్ ఉప్పర్ పల్లిలోని చైతన్య విలాస్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నరసింహం అన్నారు. గణతంత్ర దినోతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీలోని పార్కులో చిన్నారులకు క్రీడల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా లెమన్ స్పూన్ రన్నింగ్ స్కిప్పింగ్,వివిధ పోటీలలో అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొని వారి ప్రతిభను చాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పోటీతత్వాన్ని పెంపొందించడమే కాకుండా గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను తెలియజేసే అవకాశం దక్కుతుందని అన్నారు.పిల్లల సమగ్రాభివృద్ధిలో క్రీడలు ముఖ్య భాగమన్నారు. క్రీడల ద్వారా ఓటమి నుంచి తిరిగి గెలుపొందాలనే స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. క్రీడలు శారీరక మానసిక ధృఢత్వానికి ఎంతో దోహదపడుతాయన్నారు.ఈ మేరకు పిల్లలపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆలోచనలు మారాలన్నారు. మంచి సమాజ నిర్మాణ ప్రక్రియలో క్రీడా సంస్కృతి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నరసింహం వైద్య,వేణుగోపాల్ రామకృష్ణారెడ్డి బుచ్చయ్య నగేష్,బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. వనితారెడ్డి కన్నం దీపక్,అనీష్ కుమార్,రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

**ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..**
**ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్వేల్ లో ఉచిత మెగా వైద్య శిభిరం..**



**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** మారుతున్న జీవన శైలి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని గోల్డెన్ హోమ్స్ డవలపర్స్ నిర్వాహకులు సుజాత్ పటేల్ అన్నారు.ఆదివారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆల్ ఖైర్ సోసైటీ ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిభిరాన్ని ప్రారంభించిన సుజాత్ పటేల్ మాట్లాడుతూ...ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో బస్తీలు,కాలనీలలో ఉచిత మెగా వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని సుజాత్ పటేల్ పేర్కొన్నారు. చిన్న పిల్లలు,పెద్దలు,మహిళలకు కావాల్సిన అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందజేసిన ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ డాక్టర్లకు,ఆల్ ఖైర్ సోసైటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. బీపీ,షుగర్,కంటి పరీక్షలతో పాటు చిన్న పిల్లలకు వచ్చే సమస్యలు మహిళలు ఎదుర్కొంటున్న అనారోగ్య పరిస్థితులు అనేమియా విటమిన్ లోపాల గురించి డాక్టర్లు ఎంతో చక్కగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం బుద్వేల్ ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు.ఆల్ ఖైర్ సొసైటీ ప్రతినిధులు అబ్దుల్ రఫీక్,వికార్ అహ్మద్ రషీద్ సిద్దిఖీ ఆబేద్ బేగ్,షమీమ్ అహ్మద్,లు మాట్లాడుతూ. చాదర్ ఘాట్, పహడీషరీఫ్ ప్రాంతాలలో గల ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ సహకారంతో నగరంలోని అనేక ప్రాంతాలలో పేద,మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించి వారికి ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. అవసరమైన వారికి తక్కువ ధరకే కంటి అద్దాల పంపిణీ,శస్త్ర చికిత్సలు,వివిధ రకాల ఆరోగ్య సేవలను అందిస్తున్నామన్నారు.ఈ శిబిరంలో డాక్టర్ యూషురా సిద్ధిఖీ,డాక్టర్ షబనా అంజుమ్ డాక్టర్ పావని,డాక్టర్ సిద్ధిఖీ శేరిఖ్,లు ప్రజలను పరీక్షించి మందులను అందజేశారు.ఈ వైద్య శిబిరాన్ని క్యాంపు ఇంచార్జి బద్రున్నీసా దగ్గరుండి పర్యవేక్షించారు.కార్యక్రమంలో బుద్వేల్ కుసుమ హరనాధ బాబా మందిరం చైర్మన్ కె.శ్రీనివాస్ గౌడ్,బుద్వేల్ కు చెందిన పుంజాల శ్రీనివాస్ గౌడ్, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ కరెన్సీ నోట్ల సరఫరా ముఠా అరెస్ట్..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి18(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీను సరఫరా చేస్తున్న ముగ్గురి ముఠాను పోలీసులు పట్టుకున్నారు.రూ.500 విలువైన నకిలీ నోట్ల రూపంలో మొత్తం రూ.42 లక్షల కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు వెల్లడించారు.ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేతిబోలి సమీపంలో ఉన్న ఓ అపార్ట్మెంట్ వద్ద నకిలీ కరెన్సీ నోట్లను సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందింది.వెంటనే అప్రమత్తమైన గుడిమల్కాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి,నకిలీ కరెన్సీని సరఫరా చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకొని,వారి వద్ద రూ.42లక్షల విలువ చేసే రూ.500 నోట్లు నకిలీ నోట్లను శనివారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు.ఈ ముఠాలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా పూర్తి వివరాలు వెల్లడించలేదు.

## ఉప్పల్ డివిజన్ లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం..

**బీఆర్ఎస్ నేత పూడూరి జితేందర్ రెడ్డి**
**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మార్గదర్శకంలో పనిచేయాలి..**
**బీఆర్ఎస్ సోషల్ మీడియా సైనికులతో సమావేశం..**



**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా యువత పనిచేయాలని,ఇందుకోసం సామాజిక మాధ్యమాన్ని ఆయుధంగా వాడుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూడూరి జితేందర్ రెడ్డి(ఉప్పల్ పీజేఆర్) పిలుపునిచ్చారు.ఆదివారం ఉప్పల్ లోని సాయిరాంనగర్ కాలనీలో డివిజన్ కు చెందిన పలు కాలనీల యువకులు,బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సైనికులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పూడూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ...జిహెచ్ఎంసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఉప్పల్ డివిజన్ పై గులాబీ జెండా ఎగరేసేందుకు సోషల్ మీడియా సైనికులు సిద్ధంగా ఉండాలని కోరారు.పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిన తీరును మరోసారి ప్రజలకు గుర్తు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మార్గదర్శకంలో పనిచేయాలని ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని,ఆయన సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఉప్పల్ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల యువకులు బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎంబి బ్యాడ్మింటన్ టోర్నమెంట్..



**మంచిర్యాల,జనవరి18(సూర్యరేఖ)** మంచిర్యాల పట్టణంలో కాలేజీరోడ్ లోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఎస్ఎస్ఎంబి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ...శ్రీసరస్వతి శిశు మందిర్ ఆవరణలో ప్రతిపండగ సందర్భంగా బాడ్మంటన్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీనియర్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ...క్రీడాలతో మనసు,ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు.బ్యాడ్మింటన్ కోచ్ కిరిని శ్రీనివాస్ మాట్లాడుతూ. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. సీనియర్ ప్లేయర్ పెట్టాం మల్లేష్ మాట్లాడుతూ..బ్యాడ్మింటన్ అటతో శరీరం దృడం కావడంతో ఉల్లాసంగా ఉంటారన్నారు.ఈ టోర్నమెంట్ లో ఏడు టీంలు పాల్గొనగా విజేతలుగా కతేర్ల తిరుపతి,వెంకటేష్ నిలిచారు.రన్నర్లుగా పెట్టాం మల్లేష్,తాళ్లపెల్లి మహేందర్ నిలిచారు.బెస్ట్ ప్లేయర్లుగా జక్కుల సురేష్,శేఖర్,లు నిలిచారు.ఈ కార్యక్రమంలో రావుల నగేష్,మైలాగాని శ్రీనివాస్, రాజు,కల్లెపు గాలయ్య,భోగం వెంకటేష్ రాపోలు సాగర్,సతీష్ చారి,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఏజిఎఫ్ పోటీల్లో కొండాపూర్ గురుకుల పాఠశాలకు ద్వితీయ స్థానం

**నెట్ బాల్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ..**



**ధన్వాడ,జనవరి18(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 16నుంచి 18వరకు క్రీడా పోటీల్లో ధన్వాడ మండలం కొండాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా కేంద్రంలోని కేంద్రీ విల్లా విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 69వ ఏజిఎఫ్ రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాలబాలికల నెట్ బాల్ పోటీలలో పాల్గొన్న స్థానిక కొండాపూర్ పీఎం గిరిజన గురుకులానికి చెందిన 8మంది క్రీడాకారుల సెమీఫైనల్ మ్యాచ్‌లో కరీంనగర్ జట్టును 2205స్కోరుతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో స్థానిక ఖమ్మం జట్టుతో హోరాహోరీగా జరిగిన పోటీలో 1715 స్వల్ప తేడాతో ఓడిపోయి ద్వితీయ స్థానం (రన్నర్స్అప్) సాధించిందని శిక్షకులు డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు.కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజారాం పిఈటి ఆంజనేయులు,నారాయణపేట జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల క్రమశిక్షణ, కఠిన సాధన వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు అభినందించారు.భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ నారాయణపేట జిల్లా జట్టు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయానికి రూ.75 వేల విరాళం అందజేసిన బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి





**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ న్యూ శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయానికి వచ్చిన బిజెపి మహిళా మోర్చా స్టేట్ అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆలయానికి రూ. 75వేలు విరాళంగా ఇవ్వడం జరిగినది.కాలనీ కమిటీ సభ్యుల తరపున కాలనీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్ ,సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్ నాగరాజ్ గౌడ్,కోశాధికారి దువ్వల రమేష్, సీనియర్ నాయకులు నర్సిరెడ్డి అడపు రమేష్ అరుణ్, రవితేజ సాయి అభిరామ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,కే. శ్రీనివాస్ జి.సత్యనారాయణ ఎన్.భాస్కర్, కొండల్, రవీందర్ రెడ్డి,శివ సాయి సందీప్ అజయ్ శ్రీనివాస్ చారి రాఘవులు డాక్టర్ సత్యనారాయణ గోపాల్, భవాని శారద పుష్పలత సబితా రూప రేణుక,లక్ష్మీ, మంజుల ఆండాలమ్మ బుచ్చమ్మ సురేఖ,లక్ష్మమ్మ, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కు సన్మానం


**సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సభ్యులు..**

**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గత ఐదేళ్ల పదవీ కాలంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ చేసిన అభివృద్ధిని మరువ లేనిదని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మెన్ డాక్టర్ రాజు అన్నారు.ఐదేళ్ల పదవీ కాలాన్ని సద్వినియోగించుకొని అభివృద్ధి కోసం ఎనలేని శ్రమ చేశారని వివరించారు.ఈ మేరకు మాజీ కార్పొరేటర్ సేవలు గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు వివరించారు.ఈ మేరకు అవార్డును అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మెన్ డాక్టర్ రాజు మాట్లాడుతూ. కార్పోరేషన్ లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆడివిజన్ లో సమస్యలు లేకుండా తీర్చిదిద్దారని కొనియాడారు.అలాంటి కార్పొరేటర్ ప్రాతినిధ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం దక్కుతుందని వెల్లడించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్ మాట్లాడుతూ. కార్పోరేషన్ లో తన వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశామని తెలిపారు. తనపై నమ్మకంతో ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు చొరవ చూపానని వివరించారు. ఈ మేరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అధికారంతో సంబంధం లేకుండా అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తానని వివరించారు. ఈ మేరకు అందరి సహకారం తీసుకుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ దివ్యజ్యోతి వసుంధర,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా గంగ భవాని ఆలయ వార్షికోత్సవాలు

**కామారెడ్డి,జనవరి18(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లాలోని బిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న శ్రీచంద్రమౌళీశ్వర గంగా భవాని ఆలయ 68వ వార్షికోత్సవం ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అలంకరణ మధ్యాహ్నం సాయంత్రం చంద్రమౌళీశ్వర గంగాభవాని కళ్యాణోత్సవం జరిపారు.ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా భక్తుల కోలాటం జరిగింది.ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి కళ్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.అనంతరం స్వామివారికి బోనాల సమర్పణ,తెప్పోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షుడు చంద్రి సత్యనారాయణ సంఘ సభ్యులు గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును కలసిన

**నాచారం,హెచ్‌ఎంటినగర్ డివిజన్ బిజెపి నాయకులు..**



**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం,హెచ్‌ఎంటినగర్ డివిజన్ బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలసి పార్టీ సంస్థాగత విషయాలను చర్చించడం జరిగింది.ఈ సందర్భంలో డివిజన్ లోని అనేక సమస్యలను,విభజన అనంతరం రెండు డివిజన్ లలో పార్టీ ఎదుగుదలకు రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలను రాష్ట్ర అధ్యక్షుల వారి దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు చంద్రమౌళి,రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,రమేష్ సురేందర్,గంధమల్ల గోపి,శ్రీధర్ రెడ్డి,వేణుగోపాల్ వెంకటరమణ క్రాంతి కుమార్, మంజులవాణి,పార్వతి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..


**కార్పొరేటర్ బన్నాల**



**ఉప్పల్,జనవరి18(సూర్యరేఖ)** అమావాస్య సందర్భంగా ఉప్పల్ బగాయత్ లోని స్వయంభుగా వెలసిన శ్రీకాలభైరవస్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ...అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని అభినందించారు.

## రంగారెడ్డిని ఎంఐఎంకు ఇచ్చేస్తారా.?

**ప్రజాభిప్రాయం మేరకే మున్సిపాలిటీల విభజనపై నిర్ణయం తీసుకోవాలి..**
**రంగారెడ్డి జిల్లాపై అనేక అపోహలు ఉన్నాయి..**
**జిల్లాను ముక్కలు చేసి ఇక్కడి ప్రజల జీవితాలను ఇబ్బందుల్లోకి నెట్టొద్దు..**
**రంగారెడ్డి జిల్లాలో సగం ఎంఐఎంకు అప్పజెప్పాలనే కుట్ర..**
**పన్నులు కట్టే వాళ్లని,పన్నులు కట్టని వారితో కలపకండి..**
**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** ప్రజాభిప్రాయం లేకుండా మున్సిపాలిటీల విభజనఇష్టానుసారంగా జరుగుతోందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగి మీడియా సమావేశంలో మున్సిపాలిటీల విభజన అంశంపై ఎంపీ మాట్లాడారు.రంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను చార్మినార్,లో కలుపుతున్నారని ఆరోపించారు.రంగారెడ్డి జిల్లాలో సగం అప్పజెప్పాలనే ప్రయత్నం జరుగుతోందని..కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.పాతబస్తీలో నల్లా బిల్లులు,కరెంట్ బిల్లులు కడతారా.?కట్టని వారితో మా జిల్లా ప్రజలను ఎందుకు కలుపుతున్నారు.? అని ఆయన ప్రశ్నించారు."మెజారిటీగా హిందూ ప్రజలున్న గ్రామాలను చార్మినార్,లో కలపడం సరైంది కాదని మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లాలోని గ్రామాలను చార్మినార్,లో కలపడం వల్ల,ఆ జిల్లా ప్రజల బతుకులు ఆగం అవుతాయి..హైదరాబాద్,కు ఆర్థిక వనరు రంగారెడ్డి జిల్లా..ఆ జిల్లా ఖజానా అంత నాడు కేసీఆర్ ఫామస్,కు తరలిపోయింది.ఇప్పుడు ఎంఐఎం ఇలకాలోకి పంపేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు.పన్నులు కట్టే వాళ్లని,పన్నులు కట్టని వారితో కలపకండి..పాతబస్తీలో బిల్లుల ఎగవేత వల్ల వాటర్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లు నష్టాల పాలవుతున్నాయి.రంగారెడ్డి జిల్లాపై అనేక అపోహలు ఉన్నాయి.జిల్లాను ముక్కలు చేసి ఇక్కడి ప్రజల జీవితాలను ఇబ్బందుల్లోకి నెట్టొద్దు..మున్సిపాలిటీల విభజన విషయంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి.ప్రజాభిప్రాయం తర్వాతనే నిర్ణయం తీసుకోవాలి"అని ప్రభుత్వాన్ని కోరారు.

# భారీ వర్షాలకు కృంగిపోయిన బ్రిడ్జికి అతిలేదు.!గతి లేదు

## బ్రిడ్జి వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని రోడ్డు అధికారులు..

## నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రయాణికుల వేడుకోలు..





**నిజాంపేట,జనవరి18(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి గత కొద్దిరోజుల క్రితం భారీ వర్షాలకు దెబ్బతిన్న సంగతి తెలిసిందే.?ఈ బ్రిడ్జి పనులు ప్రారంభించకపోవడంతో 765 డీజి రోడ్డు అధికారులు తాత్కాలిక బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ తాత్కాలిక బ్రిడ్జిపై రామాయంపేట నుండి సిద్దిపేట మీదుగా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్లడం జరుగుతుంది.అతిగా వేగంతో వస్తున్న వాహనాలు నిత్యం బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు.గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో సిద్దిపేటకు చెందిన వ్యక్తి కారు అతివేగంతో వచ్చి బ్రిడ్జి వద్ద కరెంటు స్తంభానికి ఢీకొనడంతో స్తంభం విరిగిపోయి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మరుసటి రోజు కోళ్ల వ్యాన్ అదుపుతప్పి బ్రిడ్జిల్లోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది.ఇలా రోజు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.గతంలో భారీ వర్షాలకు దెబ్బ తిన్నటువంటి ఈ బ్రిడ్జి మరమ్మత్తులకై మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సెంట్రల్ టీం బృందం సభ్యులు వచ్చి వంతెనను పరిశీలించి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అది లేదు.!గతి లేదు.!అన్నట్టుగా అధికారుల తీరు కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది.ఈ బ్రిడ్జిపనులు ప్రారంభించడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ఇది అధికారుల వైఫల్యమా లేదా రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోజురోజుకు



నిత్యం రోడ్డుపై వాహనాల రద్దీ పెరిగిపోవడం జరుగుతుందని కావున అధికారులు త్వరత గతిన నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

**-బ్రిడ్జి పనులు ప్రారంభించండి..**

**-వడ్ల శ్రీనివాస్ చారి..నందిగామ గ్రామవాసి**

గత వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి కృంగిపోవడం జరిగింది.అకాల వర్షాలకు బ్రిడ్జి దెబ్బతిని ఆరు నెలలు కావస్తున్న పట్టించుకునే వారే లేరు.వంతెన వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలో విఫలమయ్యారు.ఈ రోడ్డు రామాయంపేట,సిద్దిపేట మీదుగా వరంగల్, సూర్యాపేట,విజయవాడ,కు వెళ్లే సులువు మార్గం ఇది.ఈ రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్లడంతో రోడ్డు రద్దీగా మారడం జరిగింది.కావున అధికారుల స్పందించి బ్రిడ్జి పనులు ప్రారంభించాలి.

**-బ్రిడ్జి పనులు ప్రారంభించండి..ప్రమాదాలు నివారించండి**



**-రాజిరెడ్డి నార్లపూర్ మాజీ ఎంపిటిసి**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నందిగామ బ్రిడ్జి కృంగిపోయి ఆరు నెలలు గడుస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు ఊసే ఏత్తడం లేదు.ఈ వారం రోజులలోనే బ్రిడ్జి వద్ద మూడు ప్రమాదాలు జరిగాయి.ఈ రోడ్డుపై వాహనాల రద్దీ పెరిగిపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారుల వైఖరి మారడం లేదు.దీనికి సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే నూతన బ్రిడ్జి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు.

## శ్రీఆంజనేయ స్వామికి ఆలయం నిర్మించాలి..



**కొల్చారం,జనవరి18 (సూర్యరేఖ)** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల అమ్మవారి ఒడిలో జనమేజయుడు సర్పయాగము ఆచరించిన ప్రవేశం ఏడుపాయల ఆంజనేయ స్వామికి ఆలయం నిర్మించాలని పొతంశెట్టిపల్లి గ్రామస్తులు తెలిపారు. హైదరాబాద్, మెదక్ ఆనుకొని ప్రవహిస్తున్న మంజీరా నదికి సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి నివాలయం ఏర్పాటు చేయాలని,ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య,శివరాత్రి రోజున వేల సంఖ్యలో( గుండుకు వెలసిన )ఆలయ సమీపంలో ఉన్న శ్రీఆంజనేయ స్వామికి నూతన నిలయం ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఎండకు ఎండి వానకు తడిసి పురోహితులు ,కోలచల శ్రీనివాసశర్మ,కొలచల కృష్ణ శర్మ ,భక్తులను కోరుకుంటున్నారు. ఏడుపాయల పాలవర్గం స్పందించి బండకు వెలసిన శ్రీఆంజనేయ స్వామికి నూతన నిర్ణయం ఏర్పాటు చేయాలని ఏడుపాయలకు వచ్చి భక్తులు కోరుకుంటున్నారు. పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్,గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని సమర్పించారు.

## నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 25, 26తేదీలలో కబడ్డీ,వాలీబాల్ పోటీలు

**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 25,26వ తేదీలలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.పాఠశాల స్థాయి విద్యార్థులకు కబడ్డీ పోటీలు ఓపెన్ టూ ఆల్ పద్ధతిన వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.వాలీబాల్ లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.10వేలు,ద్వితీయ బహుమతిగా రూ.5వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.కబడ్డీలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.3వేలను




అందజేస్తామన్నారు. చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 24వ తేదీలోగా తమ పేర్లను క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్. గంగాధర్ సెల్ 9010072324,క్రీడల కార్యదర్శి ఎం. ప్రవీణ్ కుమార్ సెల్ 9160656956 నెంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్,లు,ఉపసర్పంచ్,లు,

**వార్డ్ సభ్యులను సన్మానించిన**

**మాజీ శాసనసభ్యులు,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

**ఎస్.రాజేందర్ రెడ్డి,లు**




**దామరగిద్ద,జనవరి18(సూర్యరేఖ)** దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరబాద్రశ్వర స్వామిని దామరగిద్ద మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,లు, ఉపసర్పంచ్,లు, వార్డ్ సభ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి,లు శాలువాలతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ పదాధికారులు.మండల సీనియర్ నాయకులు బాపంపల్లి సర్పంచ్ గవినోళ శీను,మాజీ సర్పంచ్ తిప్పణ,దామరగిద్ద ఎంపీపీ నర్సప్ప, మద్దెలబిడ్ గ్రామం సీనియరు నాయకులు గంగోల నారాయణరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పెద్దబాయ్ శేశీకర్ రెడ్డి,వల్లంపల్లి తిరుపతి,యారుకాలి బసప్ప ఆంజనేయులు,తాజా వార్డు సభ్యులు దాసరి నరేష్,గొర్రె మొగులప్ప,కుర్వ బాలప్ప ఊరగుట్ట భగవంతుడు,ఒళ్లపురం రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూడవెల్లి జాతరలో పోలీసుల ఓవరాక్షన్..

**దర్శనానికి వెళ్తున్న రిపోర్టర్లను దూషించిన కానిస్టేబుల్..**



**నిజాంపేట,జనవరి18(సూర్యరేఖ)** మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని భూంపల్లి మండలం రామేశ్వరం పల్లి గ్రామ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు భక్తుల తాకిడికి సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు.దేవాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్ ఏర్పాటు చేయగా పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం వారికి తెలిసిన వారిని క్యూ లైన్ లేకుండా ఇష్టానుసారంగా దర్శనానికి పంపించడం జరిగింది. ఇది ఏమిటని.? పత్రికా విలేఖరి అడగగా అతనిపై దురుసుగా మాట్లాడడమే కాకుండా చేతులతో బయటకు నెట్టి వేయడం జరిగింది. సమాజంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ పక్షాన ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు పేరిట ప్రజలతో స్నేహపూరితంగా మెదలాలని ప్రభుత్వం సూచిస్తే కొందరు పోలీసులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## జనసేన పార్టీలో ఆశవాహుల జోరు..






**కామారెడ్డి,జనవరి18(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీకి రోజురోజుకి ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది.ఒక్కోవార్డు నుండి ముగ్గురుని నలుగురు అభ్యర్థులు టికెట్ ఆశిస్తున్నారు.పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే అమరావతికి చేరుకొని జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలుస్తున్నారు.దాదాపు15 మంది ఆశావాహులు వెళ్ళినట్లు సమాచారం. గతంలో వీరు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో పనిచేశారు. వీరందరినీ చిరంజీవి ప్రజా సేవ సమితి మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన సీనియర్ అభిమాని వీరిని పవన్ కళ్యాణ్ దగ్గరికి తీసుకెళ్లినట్లు సమాచారం.

## కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు..




**ఉప్పల్,,జనవరి18(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పలు కాలనీలా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో మహేశ్వరినగర్,రవీందర్నగర్ కాలనీ,లక్ష్మీనగర్ కాలనీల నుంచి వివిధ పార్టీల నుంచి యువకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివ,వినోద్ నాయక్ వారితో పాటు యువకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్ డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా)'ఏ'బ్లాక్ సెక్రటరీ మురళీ కృష్ణ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,హబ్సిగూడ రామాలయం చైర్మెన్ చింతలబాబు రావు ఎస్ సి.సెల్ నాయకులు సోలమన్ బాబు,ఎస్టి.సెల్ మల్లునాయక్, జావిద్,డివిజన్ కాంగ్రెస్ సెక్రటరీ సుమన్,సాయి కుమార్,సాయికిరణ్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఉమేశ్, రంజిత్,సురేష్,మహేశ్,మధు,రాజేష్,రోహిత్, పృథ్వీ, తిరుమల,సాయి సునీల్,యాకుబ్,వేణు,గోపి, సిద్ధార్థ్,మహేశ్,చింటూ కిరణ్,రాహుల్,సీను, నాగేందర్,తదితరులు పార్టీలో చేరారు.

# తపస్ రాష్ట్ర అడిట్ కమిటీ కో-కన్వీనర్‌గా మన్నే వెంకట్ స్వామి నియామకం

**రామాయంపేట,జనవరి18(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం ఆదివారం హైదరాబాద్‌లోని నారాయణగూడ ప్రాంతంలోని కేశవ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అడిట్ కమిటీ కో-కన్వీనర్‌గా మన్నే వెంకట్ స్వామిని నియమించినట్లు తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ ప్రకటించారు.ఉపాధ్యాయ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ అధ్యక్షుడు జిడ్డి ఎల్లం,ప్రధాన కార్యదర్శి జాల సిద్దు,మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు,జిల్లా బాధ్యులు పి.నాగరాజు ఎం.సంతోష్,ఎం.గోపాల్, అలాగే ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి,బాలిరెడ్డి, సుదర్శన్, నవీన్





సాయచందర్ తదితరులు మన్నే వెంకట్ స్వామిని ఘనంగా అభినందించారు.ఈ నియామకంతో రాష్ట్రస్థాయిలో తపస్ సంస్థ మరింత బలోపేతం అవుతుందని,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి!

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కౌల్చారం,జనవరి18(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కౌల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో కేపీఎల్ సీజన్ 2 -నిర్వహించిన సందర్భంగా ఆదివారం పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...యువత క్రీడల్లో కాకుండా రాజకీయాల్లో కూడా ముందుండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి కోనాపూర్ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా కోనాపూర్ సర్పంచ్ నిర్మల మల్లేశం మాట్లాడుతూ. యువకులు క్రీడల్లో ముందుండి, మండల స్థాయి నుంచి, రాష్ట్రస్థాయి వరకు ఎదగాలని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. యువకులు క్రీడాలతో శారీరక మానసిక, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని సేవా కార్యక్రమంలో రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కోనాపూర్ గ్రామంలో యువతను ముందుండి నడిపిస్తున్న తుంకులపల్లి సంతోష్ రావు అభినందించారు.ఈ సందర్భంగా కౌల్చారం మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్న గారి రవితేజరెడ్డి మాట్లాడుతూ...వచ్చే సంవత్సరంలో పైతర, కౌనాపూర్ మాందాపూర్ ఏనగండ్ల గ్రామాలలో కూడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తే బాగుంటుందని ఆయనతన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కోనాపూర్ గ్రామంలో ఆదివారం ఫైనల్ మ్యాచ్లో గెలుపొం దిన జట్లకు బహుమ తులు అందజేశారు.ఈ సందర్భంగా తుంకుల పల్లి సంతోష్ రావు కోనాపూర్ గ్రామంలో జరిగిన క్రికెట్ మ్యాచ్లో గెలుపు పొందిన టీంలకు బహుమతులు అందజే యడానికి చెప్పగానే వచ్చిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లిగౌరీశంకర్ గుప్తా, కోనాపూర్ సర్పంచ్ నిర్మల మల్లేశం ఉపసర్పంచ్ తుంకులపల్లి మురళీధర్, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు సంగయ్యపేట సర్పంచ్ పుర్ర కాంతమ్మ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మేఘమాల సంతోష్ కుమార్,పాశం శ్రీనివాస్ రెడ్డి,కోనాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, భాగయ్య, కోనాపూర్ యువ నాయకులు,వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి కృషి ఫలితంగానే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు





**బిజెపిజిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల,జనవరి18(సూర్యరేఖ)** బిజెపి కృషి ఫలితంగానే మంచిర్యాల పట్టణంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వరగౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ మంచిర్యాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మంచిర్యాల టూ టౌన్ లో ఉంటున్న దాదాపు70 వేల ప్రజలు గత 60 సంవత్సరాలుగా రైల్వే లైన్ కారణంగా నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు.గత కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకులు టూటౌన్ ప్రజల్ని ఓటర్లుగానే గుర్తించారని,బీజేపీ రాష్ట్రఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ చొరవతో రైల్వే జీఎంని,ఢిల్లీలో రైల్వే మినిస్టర్ ని కలిసి ప్రజల సమస్యల్ని విన్నపించడం జరిగింది అన్నారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం మంచిర్యాలకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసి,30 కోట్ల రూపాయలు విడుదల చేసారన్నారు.రఘునాథ్ కృషితో అండర్ బ్రిడ్జి,వందే భారత ఎక్స్ప్రెస్ లు కూడా అందుబాటులోకి వచ్చాయని అన్నారు. వందే భారత ఎక్స్ప్రెస్ మంచిర్యాలలో హాల్ట్ ఇవ్వడం భారతీయ జనతా పార్టీ కృషి ఫలితంగా జరిగిందని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బండి సంజయ్, అధికారికంగా 30 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు. అధునాతన టెక్నాలజీతో మంచిర్యాల టూటౌన్ ప్రజలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ర్యాంపు,ఎక్సిలేటర్ అందుబాటులో రానున్నాయని అన్నారు. భవిష్యత్తులో లిఫ్ట్ కూడా ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ఈ నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా రాష్ట్ర నాయకులు,పట్టణ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రంగ శ్రీశైలం,బోయిని హరికృష్ణ అమిశెట్టి రాజ్ కుమార్,పురుషోత్తం జాజు, పానగంటి మధు,పట్టి వెంకటకృష్ణ,తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం..

**నక్క మల్లేశం.**



**కామారెడ్డి,జనవరి18(సూర్యరేఖ)** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలోని జనసేన పార్టీ నాయకులు వార్డుల నుండి పోటీ చేయాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని నాయకులు నక్క మల్లేష్ సూచించారు.జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోటీ చేసే అభ్యర్థులు బయోడేటాతో సంప్రదించాలని కోరారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,ప్రజా సేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని వివరించారు.

## మౌని అమావాస్య బస్మాసులర అభిషేకం..


**ఆలయ చైర్మన్ రాధాకృష్ణమూర్తి**



**మేడ్చల్,జనవరి18(సూర్యరేఖ)** ఆదివారం మౌని అమావాస్య పురస్కరించుకొని మేడ్చల్ శ్రీదాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ బస్మాసుర అభిషేకాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ...మేడ్చల్ పట్టణంలో వెలిసిన రామలింగేశ్వరస్వామి మేడ్చల్ పట్టణ ప్రజలకు రక్షగా ఉంటూ,కోరిన కోరికలు తీర్చే మహారామలింగేశ్వరుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## హైదరాబాద్‌లో విమానాల పండుగ

### ఈ నెల 28 నుంచి 31 వరకు




**హైదరాబాద్ :** మళ్లీ హైదరాబాద్‌లో విమానాల పండుగ రాబోతున్నది. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు 31 వరకు 'వింగ్స్ ఇండియా 2026' పేరుతో బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో నిర్వహించనున్నారు. 'దేశీయ విమానయానం: భవిష్యత్తుకు బాటలు వేయడం..రూపకల్పన నుంచి అమలు వరకు, తయారీ నుంచి నిర్వహణ వరకు, సమ్మిళితత్వం నుంచి ఆవిష్కరణ వరకు, భద్రత నుంచి సుస్థిరత వరకు' అనే నినాదంతో జరిగే ఈ ఏవియేషన్ షోను పౌర విమానయాన మంత్రిత్వశాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటే జరిగే ఈ సదస్సును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ప్రారంభించనున్నారు. ఈ సదస్సుకు విమానయాన రంగానికి చెందిన దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, విమాన తయారీ సంస్థలు హాజరుకానున్నాయి. దేశీయ విమానయాన రంగం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నదని, భవిష్యత్తులో విమానాల తయారీ హబ్‌గా భారత్ మారుతున్నదని, అలాగే తయారీ, సేవలు, ఆవిష్కరణలు, సుస్థిర విమానయాన పరిష్కారాల కోసం కీలక కేంద్రంగా ఎదగడమే లక్ష్యంగా ఈసారి ఏవియేషన్ షో జరుగుతున్నదని నిర్వహకులు వెల్లడించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పలు విమానయాన సంస్థలు తమ విమానాలను డిస్‌ప్లే చేయడంతోపాటు ఫ్లైయింగ్, ఏరోబెటిక్ షోస్ కూడా జరగనున్నది. అలాగే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సీఈవోల రౌండ్‌టేబుల్ సమావేశాలు, బీ2బీ, బీ2జీ మీటింగ్‌లు, ఏవియేషన్ జాబ్ ఫెయిర్, అవార్డు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నారు. 20 దేశాలకు చెందిన డెలిగేట్స్, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటున్నారు.

**వింగ్స్ ఇండియాకు రూ.85 లక్షలు**

వింగ్స్ ఇండియా-2026 కార్యక్రమ ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం రూ. 85 లక్షల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విమానయాన రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించి ఆసియాలోనే అతిపెద్దదిగా చెప్పబడే ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత ఏవియేషన్ సంస్థలు పాల్గొనే అవకాశముంది. ఈ సందర్భంగా వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పెట్టుబడుల ఆకర్షణతోపాటు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న మెరుగైన విధానాలను తెలుసుకునే వీలు కలుగుతుంది.

## ఇటలీ జట్టులో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్.. అన్నదమ్ములకు వరల్డ్‌కప్ బెర్తు..!

పొట్టి ప్రపంచకప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించిన ఇటలీ పెద్ద జట్లకు షాకిచ్చేందుకు సిద్ధమవుతోంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మొదలవ్వనున్న మెగాటోర్నీ కోసం ఆ దేశ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. వెనే మ్యాడ్‌సెన్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఆదివారం సెలెక్టర్లు వెల్లడించారు. అయితే.. క్వాలిఫయర్స్‌లో ఇటలీని సమర్థంగా నడిపించి.. ప్రపంచకప్ బెర్తు కట్టబెట్టిన జో బర్న్స్‌కు మాత్రం స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. మొదటిసారి టీ20 ప్రపంచకప్ ఆడబోతున్న ఇటలీ పటిష్టమైన స్క్వాడ్‌తో వస్తోంది. భారత్, శ్రీలంక పరిస్థితులకు తగ్గట్టుగా.. కాంబినేషన్లను సరిచూసుకున్న ఇటలీ వెనే మ్యాడ్‌సెన్ నేతృత్వంలో వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. ఆదివారం ప్రకటించిన స్క్వాడ్‌లో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జేజే స్మట్స్(జీజీ వాఎబ్ం)కు చోటు దక్కింది. ఇక అన్నదమ్ములు హ్యారీ మనేటి, బెంజమిన్ మనేటిలను తీసుకున్నారు సెలెక్టర్లు.ఇటలీ స్క్వాడ్ : వెనే మ్యాడ్‌సెన్(కెప్టెన్), మార్కస్ కంపోపియానో(వికెట్ కీపర్), గియాన్ పీరో మీడె, జియాన్ అలీ, అలీ హసన్, క్రిషాన్ జార్జ్, హ్యారీ మనేటి, ఆంథోని మొస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేటి, జస్ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టెవార్ట్, థామస్ డ్రాకా,

# ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**ఘనంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ 17వ రాష్ట్ర మహాసభలు..**
**అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..**
**ఐక్య పోరాటాలతోనే సింగరేణి పరిరక్షణ..**
**యూనియన్ లో కార్మికుల భారీ చేరికలు..**
**రాష్ట్ర మహాసభల్లో సిఐటియు నాయకులు**









**మందమర్రి,జనవరి18(సూర్యరేఖ)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి కార్మిక వర్గం కేంద్రానికి సమ్మెతో బుద్ధి చెప్పాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి,మంద నరసింహారావు,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్,లు పిలుపునిచ్చారు.ఎర్ర తోరణాలతో పట్టణమంతా ఎరుపెక్కింది. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఆదివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర17వ మహాసభలను వైభవంగా ప్రారంభించారు.ఈ మాసభలో సిఐటియు కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరై తీర్మానాలను ప్రవేశపెట్టారు.కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సింగరేణి ని వేగవంతంగా ప్రైవేటీకరణను చేస్తుందని ఇది మానుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని,కార్మికుల పని స్థలాల్లో సేఫ్టీ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు మొత్తం 30 తీర్మానాలను ఈ మహాసభల్లో ప్రవేశపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఈ మాసభలలో ప్రవేశ పెట్టిన తీర్మానాలు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేంతవరకు సింగరేణి కార్మిక లోకం సిఐటియు కేంద్ర,రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులల్లో భాగ్య స్వాములై దశలవారీగా పోరాటాలతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు ముందుకు వచ్చి విజయవంతం చేయాలని,సమ్మెతోనే కార్మిక హక్కులు,ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ సాధ్యమవుతుంద న్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి నవంబర్ నెల నుండి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అయ్యిందని,లేబర్ కోడ్ లు అమలైతే కార్మిక చట్టాలు నిర్వీర్యమై కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వారు



ఆవేదన వ్యక్తం చేశారు.2025 లో విద్యుత్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిందని దీని మూలంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రభుత్వ ఆధీనం నుండి ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు వెసులుబాటు కలిగిందని ఫలితంగా చిన్న పరిశ్రమలు విద్యుత్తు ను వినియోగించలేని దుస్థితి నెలకొంటుంద న్నారు.విద్యుత్ సవరణ చట్టం అమలు అయితే రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు,ఎస్సీ, ఎస్టీలు,రజకులు క్షౌరశాలలకు రాయితీలు నిలిచిపోవడమే కాకుండా రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతుంద న్నారు.రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ సంస్థగా నిలిచిన సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు ప్రాజెక్టులు రాక సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సింగరేణి సంస్థకు ప్రభుత్వం నుండి రావలసిన 48 వేల కోట్ల బకాయిలను వెంటనే ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణిని బ్రష్టు పట్టించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి యాజమాన్యం కుట్రలు పన్నుతుందని ఈ కుట్రాలని తిప్పి కొట్టేందుకు ఈ మహాసభలో వేదికగా మహత్తర కార్మిక ఉద్యమానికి రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం ఐక్య కార్మిక ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని,సంస్థ పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలు ముందుకు వచ్చి ఐక్యంగా పోరాడాలని వారు కోరారు.గత గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కార్మిక వర్గం కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు.ఈ మహాసభల్లో సింగరేణి పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,కార్మికుల సొంత ఇంటి కళ నెరవేర్చాలని,మారు పేర్లు వెంటనే సవరించాలని, పెర్క్స్ పై ఆదాయాన్ని సింగరేణి యాజమాన్యం భరించాలని,కార్మిక కార్మిక చట్టాల మార్పును రద్దు చేయాలని,పని స్థలాల్లో రక్షణ చర్యలను వేగవంతం చేయాలని తదితర 30 తీర్మానాలను మహాసభల్లో ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతకు ముందు మహాసభలను పురస్కరించుకుని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి ఎస్.సత్యనారాయణ జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ మహాసభలకు సింగరేణి వ్యాప్తంగా సుమారు 500మంది ప్రతినిధులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సవరణ చట్టం, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం వంటి ప్రభుత్వ విధానాలను తీపికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, ఎస్సీఈయు సిఐటియు గౌరవ అధ్యక్షులు పి. రాజారావు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి మధు, మంచిర్యాల జిల్లా కార్యదర్శి రంజిత్,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముత్యంరావు కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బ్రహ్మచారి,సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు,ఉప ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్,ప్రచార కార్యదర్శి మెందు శ్రీనివాస్ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి,ఏఐసిడబ్ల్యుఎఫ్ కార్యదర్శి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్,అన్ని ఏరియాల బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు,రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు వివిధ ఏరియాల యూనియన్ డెలిగేట్స్ దాదాపు మూడు వందల మంది హాజరయ్యారు.

# అమవాస్య రోజు అన్నదానం తృప్తినిస్తుంది

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**





**రాజేంద్రనగర్,జనవరి18(సూర్యరేఖ)**అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రేమావతిపేట్ లోని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మతల్లి దేవాలయంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవాలయం కమిటీ కార్యవర్గం ఎస్.వెంకటేష్ ని శాలువతో సన్మానించి సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరుపేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని,అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపందాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు. పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. అన్ని దానాలకెల్ల అన్నదానం గొప్పదని,ప్రతి ఒక్కరూ ఇదేస్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలను చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యవర్గం గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం కవ్వగూడెం హరినాథ్,మంగలారం శ్రీనివాస్ నడికూడ యాదయ్య,ఆగపల్లి నర్సింహా, రవి లేవిరాజ్,నాని,చంద్ర శేఖర్, అనిల్ మల్లికార్జున్ అశోక్,తదితరులు,అన్నదాత ఎడ్లకాడి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..రోగాల బారిన ప్రజలు



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్, చిత్తగూడ గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధులలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగు ఏరులై పారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడవాల్సి వస్తుంది. పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టకపోవడంతో వీధులలో చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. మురుగు నిల్వ ఉన్న ప్రదేశాలు దోమలకు నిలయంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగు నీరుతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించిన దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు చుట్టపు చూపుగా వచ్చి చూసి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ చల్లినా దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ లను నిర్మించి విధులను శుభ్రంగా ఉంచేలా చూడాలని కోరుతున్నారు.

## ఖానంపల్లిలో ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు.. విజేతలకు నగదు, ట్రోఫీల ప్రదానం



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖానంపల్లిలో రెండు రోజులపాటు జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. స్థానిక సర్పంచ్ కాలువ మల్లయ్య, ఉప సర్పంచ్ బెజ్జంకి యమున రాజేందర్, స్థానిక నాయకుడు ఆరే కొమురయ్య సహకారంతో ఈ పోటీలను స్థానిక యువకులు పొన్నం సాయి, కట్కూరి సాయి,కట్కూరి మహేష్, గడ్డం అజయ్ ఆర్గనైజర్లుగా వ్యవహరించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 20 జట్లు పాల్గొని హోరా హోరీగా తలపడ్డారు. ఈ పోటీలలో లక్సెట్టిపేట జట్టు విజేతగా నిలిచింది. పుట్నూరు జట్టు రన్నర్ గా నిలిచింది. తృతీయ స్థానంలో తురకల మద్దికుంట జట్టు నిలిచింది. విన్నర్ జట్టుకు రూ.10వేలు, రన్నర్ జట్టుకు రూ.5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేలు నగదు , ట్రోఫీలను సర్పంచ్,ఉప సర్పంచ్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరె రాజు, పొన్నం ఉదయ్, నేరెళ్ల రాజు, రాపల్లి శ్రీకాంత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో కొనసాగుతున్న సమ్మక్క జాతర ఏర్పాట్లు



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని శీతల చెరువు సమీప గుట్టల కింద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర కోసం జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాటు జరుగుతున్నాయి. ఈనెల 28 నుంచి 31 వరకు ఇక్కడ జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. దీంతో ఉత్సవాలు కోసం జాతర ఉత్సవ కమిటీతో పాటు దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో జాతర ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు దాగేటి ఉదయ్, అధ్యక్షుడు నార ప్రేమ్ సాగర్, ఉపాధ్యక్షుడు కల్వల రవి, కోశాధికారి తుమ్మల తిరుపతి ఆధ్వర్యంలో జాతర ఉత్సవ ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవార్ల గద్దెల భక్తులు సాఫీగా వెళ్లడానికి ఇదివరకు ఉన్న దారిని జేసీబీ, బ్లేడు ట్రాక్టర్ ద్వారా చెట్లు, చేమలు తొలగించి శుభ్రం చేయిస్తున్నారు. జాతర ప్రదేశం వద్ద ఇదివరకే ఉన్న జంపన్న వాగు లో పూడిక తొలగింపజేసి నీటిని నింపి క్లోరినేషన్ చేయించి సిద్ధం చేస్తున్నారు. జాతర ఉత్సవ నిర్వాణ కోసం గ్రామంలోని అన్ని కుల సంఘాలకు సమాచారం ఇచ్చి విరాళాల సేకరణ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ తెలిపారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవు.. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్



**కోరుట్ల :** నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రవీందర్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని పలు కిరాణా షాపులు, స్వీట్ హోమ్, టిఫిన్ సెంటర్లు, బేకరీ షాపుల్లో, మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న దుకాణదారులు, హోటల్ యజమానులకు రూ.4600 జరిమానా విధించారు. బట్ట, పేపర్, జనపనార సంచులు ఉపయోగించాలని అవగాహన కల్పించారు. ప్రతి దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేనిచో షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ చెల్లించని దుకాణదారుల నుంచి రూ.5944 ఫీజులు అధికారులు వసూలు చేశారు. హోటల్లో కస్టమర్లకు నాణ్యత కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. దుకాణాల నుంచి వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓవర్సీస్‌లో మెగా రికార్డ్.. ‘మన శంకర వరప్రసాద్ గారు’తో చిరంజీవి కెరీర్ బెస్ట్!




మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద తన స్టామినాను మరోసారి నిరూపిస్తున్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన ‘మన శంకర వరప్రసాద్ గారు’ అన్ని ఏరియాల్లోనూ అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా ఈ చిత్రం సాలిడ్ రన్ కొనసాగిస్తూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఇప్పటికే లాభాల బాట పట్టింది. మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.261 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించింది. ఆదివారం వసూళ్లు కలుపుకొని ఈ చిత్రం రూ.300 కోట్ల మార్క్‌ను కూడా టచ్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఓవర్సీస్‌లో ముఖ్యంగా యూఎస్ మార్కెట్‌లో ‘మన శంకర వరప్రసాద్ గారు’ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా వి3 మిలియన్ల మైలురాయిని అధిగమించింది. దీంతో చిరంజీవి కెరీర్‌లోనే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా ఇది నిలిచింది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకు మెగాస్టార్ ఓవర్సీస్‌లో హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాగా ‘సైరా నరసింహారెడ్డి’ (వి2.7 మిలియన్లు) ఉండగా, ఇప్పుడు ఆ రికార్డును ‘మన శంకర వరప్రసాద్ గారు’ బ్రేక్ చేసింది. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ చూస్తుంటే, ఈ సినిమా పూర్తి రన్‌లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. సంక్రాంతి సీజన్‌లో విడుదలై, కంటెంట్‌తో పాటు చిరంజీవి మాస్ ఇమేజ్‌ను పూర్తిగా క్యాష్ చేసుకుంటూ ‘మన శంకర వరప్రసాద్ గారు’ టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మెగా విజేతగా నిలుస్తోంది.





# మృణాల్- ధనుష్ పెళ్లి వార్తల వెనుక అసలు కథ.. రూమర్స్‌కు ఫుల్ స్టాప్


సినీ ఇండస్ట్రీలో ఒక పుకారు మొదలైతే అది ఎంత వేగంగా వ్యాపిస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా అలాంటి ఒక రూమర్ సోషల్ మీడియాను హోరెత్తిస్తోంది. బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ త్వరలో వివాహం చేసుకోబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. వాస్తవానికి వీరిద్దరూ కలిసి పబ్లిక్ ఈవెంట్స్‌లో అరుదుగా మాత్రమే కనిపించారు. అయినా సరే, అదే ఆధారంగా ఇద్దరి మధ్య సన్నిహిత బంధం ఉందంటూ కథనాలు మొదలయ్యాయి. ఇక ఫిబ్రవరి 14న పెళ్లి అంటూ డేట్ కూడా ఫిక్స్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో ఈ రూమర్ మరింత బలపడింది. ఇందుకు తోడు మృణాల్ సోషల్ మీడియాలో షేర్ చేసే పోస్టులకు తరచూ తమిళ పాటలు జత చేయడం కూడా ఈ ఊహాగానాలకు కారణమైంది. ఆమె తమిళ ఇండస్ట్రీకి దగ్గరవుతోందని, అందుకే ధనుష్‌తో రిలేషన్ ఉందని కొందరు నెటిజన్లు వ్యాఖ్యానించడంతో విషయం మరింత వైరల్‌గా మారింది. ధనుష్ ఎప్పటిలాగే ఇలాంటి వార్తలపై స్పందించకుండా తన సినిమాలపైనే దృష్టి పెట్టారు. అయితే పెళ్లి వార్తలు హద్దు దాటడంతో మృణాల్ టీమ్ రంగంలోకి దిగింది. తాజాగా ఆమె టీమ్ విడుదల చేసిన ప్రకటనలో ఈ రూమర్స్‌కు పూర్తిగా చెక్ పెట్టింది. “మృణాల్ ధనుష్ పెళ్లి గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఫిబ్రవరి 14న మృణాల్ వివాహం చేసుకోవడం లేదు. ప్రస్తుతం ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఒక సినిమా త్వరలో రిలీజ్‌కు సిద్ధమవుతుండగా, మరో సినిమా షూటింగ్‌లో ఉంది. ఇలాంటి సమయంలో పెళ్లి అన్న వార్తలకు లాజిక్ లేదు. ఆధారాలు లేని పుకార్లను నమ్మవద్దు” అని స్పష్టం చేసింది. అటు ధనుష్‌కు సన్నిహితులు కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. ఈ వార్తలు పూర్తిగా ఫేక్ అని, ఎలాంటి వాస్తవం లేదని కొట్టిపారేశారు. దీంతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పెళ్లి రూమర్స్‌కు అధికారికంగా బ్రేక్ పడినట్టే. మొత్తానికి, అభిమానులను గందరగోళానికి గురిచేసిన ఈ కథనాలన్నీ కేవలం ఊహాగానాలేనని తేలింది. ప్రస్తుతం మృణాల్, ధనుష్ ఇద్దరూ తమ తమ కెరీర్‌లపై ఫోకస్ పెట్టారని స్పష్టమవుతోంది. ఇక వీరి పెళ్లి గురించి మళ్లీ ఎలాంటి వార్తలు వస్తాయా? లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.

# ధనుష్ సినిమాపై రూ. 84 కోట్ల నష్టపరిహారం..



కోలీవుడ్ నటుడు ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా మూవీ ‘తేరే ఇష్క్ మే’ వివాదంలో చిక్కుకుంది. తెలుగులో ‘అమర కావ్యం‘ పేరుతో ఈ మూవీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. నవంబర్ 28న మొదట హిందీలో థియేటర్స్‌లోకి వచ్చిన ఈ చిత్రంపై ఈరోస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ముంబై కోర్టును ఆశ్రయించింది. ఈ మూవీ దర్శకుడు, నిర్మాత ఆనంద్ ఎల్. రాయ్‌పై నష్టపరిహారం కోసం కోర్టు మెట్లు ఎక్కిందని బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి. ‘తేరే ఇష్క్ మే’ విడుదల సమయంలో ‘రాంఝణా‘ చిత్రానికి సీక్వెల్ అని ప్రచారం చేశారు. ఇదే వారికి చిక్కులు తెచ్చింది. ధనుష్, దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ కాంబినేషన్‌లో ‘రాంఝణా‘ (=ఖుఅయష్ఖుఅఖు) చిత్రాన్ని 2013లో తెరకెక్కించారు. రూ. 35 కోట్ల బడ్జెట్‌తో ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ మూవీని నిర్మించింది. బాక్సాఫీస్ వద్ద రూ. 105 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో ఈ చిత్ర యూనిట్‌కు మంచి ఇమేజ్ వచ్చింది. ఈ చిత్రానికి సీక్వెల్ అంటూ తేరే ఇష్క్ మే చిత్రాన్ని మేకర్స్ పబ్లిసిటీ చేసుకున్నారు. దీనిని ఈరోస్ సంస్థ తప్పుబట్టింది. తమ ప్రమేయం లేకుండా సీక్వెల్ అని ఎలా ప్రకటిస్తారంటూ ముంబై కోర్టును ఆశ్రయించింది. ‘రాంఝణా‘ సినిమాకు సీక్వెల్ అని చెప్పుకుని భారీగా లాభపడ్డారని ఆ సంస్థ పేర్కొంది. ఆనంద్ ఎల్. రాయ్ చర్యల వల్ల తమ సినిమా ఇమేజ్ దెబ్బతిందని, అందుకు గాను రూ. 84 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఈరోస్ కోరింది. ‘రాంఝణా‘ సినిమాకు ఆనంద్ ఎల్. రాయ్ కేవలం దర్శకుడు మాత్రమేనని ఆ మూవీకి సంబంధించిన పూర్తి హక్కులు తమ వద్దే ఉన్నాయని ఈరోస్ చెప్పింది. తమ ప్రమేయం లేకుండా ‘రాంఝణా‘ చిత్రానికి సీక్వెల్ అంటూ ‘తేరే ఇష్క్ మే’ చిత్రాన్ని ప్రమోట్ చేసుకున్నారని ఆ సంస్థ ఆరోపించింది. మరీ ముఖ్యంగా, తేరే ఇష్క్ మే టీజర్‌లో ‘ఫ్రమ్ ది వరల్డ్ ఆఫ్ రాంఝణా, చవరల్డ్ ఆఫ్ రాంఝనా‘ వంటి హ్యాష్ ట్యాగ్‌లు ఉపయోగించబడ్డాయని ఈరోస్ హైలైట్ చేసింది. ప్రస్తుతానికి, తేరే ఇష్క్ మే నిర్మాతలు స్పందించలేదు.

# దుల్కర్ సల్మాన్ ఆకాశంలో ఒ ఒక తార టీం క్రేజీ న్యూస్.. హీరోయిన్ ఫస్ట్ లుక్, గ్లింప్స్ టైం ఫిక్స్




మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో పవన్ సాదినేని దర్శకత్వంలో నటిస్తోన్న ఆకాశంలో ఒక తార ఒకటి. ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది. చాలా రోజుల తర్వాత ఆకాశంలో ఒక తార చిత్రం హెడ్‌లైన్స్‌లో నిలిచింది. మేకర్స్ ఫైనల్‌గా హీరోయిన్ ఎవరనేది అధికారికంగా క్లారిటీ ఇవ్వనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు హీరోయిన్‌ను ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్టు ప్రీ లుక్ ఒకటి షేర్ చేశారు. ఈ మూవీతో సాత్విక వీరవల్లి డెబ్యూ ఇస్తోంది. ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ కూడా లాంచ్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో శృతిహాసన్ ప్రముఖ పాత్రలో నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రాన్ని లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ పై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,